NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

సోమవారం 2 -6 -2025

07



## మీ ఇంట్లో టాయిలెట్లను మీరు ఎన్నడైనా కడిగారా..? : కాసాని శ్రీనివాసరావుగౌడ్

### రేవంత్ సర్కార్ తక్షణమే అలుగు వర్షిణీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందే..?



బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై జై స్వరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు" కాసాని.శ్రీనివాసరావు గౌడ్ " తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.వివరాల మేరకు ఆదివారం నాడు జై స్వరాజ్ పార్టీ ప్రధాన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భముగా జాతీయ అధ్యక్షులు" కాసాని.శ్రీనివాసరావు గౌడ్ " మాట్లాడుతూ మే నెల నుంచి స్వీపింగ్,శానిటేషన్ కార్మికులను తొలగించి ఆ పనులను విద్యార్థుల పైనే మోపడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.విద్యార్థులే ఆ పనులు చేయాలంటూ సీనియర్ ఐఏఎస్,ఎస్సీ గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణి వ్యాఖ్యానించటం సరైంది కాదన్నారు.ఆమె తన ఇంట్లోన్ని టాయిలెట్లను మీ చేతులతోనే ఎన్నడైనా క్లీన్ చేశారా..? అంటూ సూటిగా ప్రశ్నించారు" కాసాని.శ్రీనివాసరావు గౌడ్ ".

తెలంగాణలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల చేత టాయిలెట్లు శుభ్రం చేయించడం పై జై స్వరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు " కాసాని శ్రీనివాసరావుగౌడ్ "తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.'బోర్డు తుడవడం.. టాయిలెట్ కడగడం కాదు..మీ పిల్లలు చదువుకునే చోట అందరూ వాడే టాయిలెట్లను క్లీన్ చేయగలరా..? అది కూడా రెగ్యులర్‌గా..? 'అని ఐఏఎస్ అలుగు వర్షిణిని ఆయన సూటిగా ప్రశ్నించారు..?విద్యార్థులు ఇలాంటి పనులు చేయాల్సిందేనని ఒక ఐఏఎస్ అనడం దుర్మార్గమన్నారు.ఈ వివక్ష నుంచి తప్పించడానికే బడుగు,బలహీన వర్గాల విధ్యార్థుల కొరకు ప్రత్యేకంగా సాంఘిక సంక్షేమ హాస్టల్స్ ఏర్పాటు చేశారని,కానీ ఇప్పుడు డిగ్నిటీ ఆఫ్ లేబర్ పేరుతో విద్యార్థుల చేత టాయిలెట్లు కడిగించడం కుల వివక్ష,శ్రమ దోపిడీ అవుతుందని " కాసాని.శ్రీనివాసరావు గౌడ్ "ఆరోపించారు.శ్రమను గౌరవించడం నేర్పడం వేరు, విద్యార్థులతో వెట్టిచాకిరి చేయించడం వేరని ఆయన తెలిపారు. గురుకుల పాఠశాలల్లో మొత్తంగా శానిటేషన్ వర్కర్లను తొలగించి,ఆ పనులు పిల్లలతో రెగ్యులర్‌గా చేయించడం నేరమన్నారు.ఎస్సీ వర్గాల పిల్లలు ప్రధానంగా చదివే గురుకుల పాఠశాలలో ఈ నిర్ణయం పై మానవతావాదులు ముక్తకంఠంతో ఖండించవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వ్యతిరేక ఆలోచన విధానాన్ని పరిగణాలోకి తీసుకోని తక్షణమే ఈ అధికారిని సస్పెండ్ చేయలంటూ ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్నికీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమాన్నికీ జాతీయ కార్యదర్శి ఆర్ యస్ జై థామస్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరుకు రమేష్,ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల నాగేశ్వరరావు గౌడ్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అలుగు వర్షిణీని తక్షణమే సస్పెండ్ చేయాలి..!

### రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్

బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

టాయిలెట్లు విద్యార్థులు కడగాలని ఆదేశాలు ఇచ్చిన రాష్ట్ర ఎస్సీ గురుకులాల సెక్రటరీ " అలుగు వర్షిణి " పై చర్యలు తీసుకోవాలని,వెంటనే సస్పెండ్ చేయాలని " రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా " క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు " కుతాడి శివరాజ్ " ఆదివారం నాడు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.వివరాల్లోకెళితే గురుకులాల్లో చదివే విద్యార్థులతో పనులు చేయించుకుంటాం..వాళ్లు వాడే టాయిలెట్లను వారే శుభ్రం చేసుకుంటే తప్పేంటి అని వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు.పేద విద్యార్థులకు విద్యను దూరం చేయాలనే ఆలోచనతోనే ఐఏఎస్ అధికారి రాష్ట్ర ఎస్సీ గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిణి ఇలా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు.అలుగు వర్షిణిని తక్షణమే విధుల నుంచి తొలగించకపోతే రానున్న రోజుల్లో " రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా " రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమానికి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అధికారులకు రేవంత్ రెడ్డి సర్కార్ వరం?

### విజిలెన్స్ విచారణలో ఉన్న అధికారులకు వీఆర్ఎస్ ఇవ్వటమా!
### వందల కోట్లు కొల్లగొట్టినా చర్యలేవీ?
### సచివాలయఉద్యోగులఅంతర్మథనం
### విజిలెన్స్ విచారిస్తున్నా! వీఆర్ఎస్ ఇస్తారా?
### ఇంత ఆర్థిక విధ్వంసం,అరాచకమా? చెలరేగిన కొందరు అధికారులు?

చెన్నూరి అన్వేషి , ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త

రాష్ట్రంలో ప్రభుత్వం మారింది, నియంతృత్వ పాలన అంతమైందని గత ప్రభుత్వంలో అంతులేని అవినీతి చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటారని గట్టిగా విశ్వసించిన ప్రభుత్వ ఉద్యోగుల ఆశలపై ముఖ్యమంత్రి, మంత్రులు నీళ్లు చల్లుతున్నారు. కంచే చేను మేసిన చందంగా కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల తీరు ఉందని సచివాలయ ఉద్యోగులు నిట్టూరుస్తున్నారు.

ఈ ప్రభుత్వంలో తప్పులు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవడం లేదని ఈ విషయం అసలు ప్రభుత్వానికి ప్రాధాన్యత అంశంగానే లేకపోవటం ఏమిటని? సచివాలయ ఉద్యోగులు భావిస్తున్న నేపథ్యం.

**ఇంత ఆర్థిక విధ్వంసం,అరాచకమా? చెలరేగిన కొందరు అధికారులు?**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పరిపాలన వేరుగా ఉండేది. ఇంత ఆర్థిక విధ్వంసం, అరాచకం, అంతూ పోంతూ లేకుండా ప్రజా సంపద కొల్లగొట్టడం జరిగేది కాదని క్రమక్రమంగా తెలంగాణ సమాజానికి అవగతమవుతోంది. తొమ్మిదిన్నర సంవత్సరాల ఏలుబడిలో పాలకులతో పోటీపడి కొందరు అధికారులు ఇష్టారాజ్యంగా చెలరేగిపోయారు. తమకు ఎదురే లేదనే విధంగా ఐఏఎస్ అధికారులను మించి, మంత్రులతో పోటీపడి సమాంతర వ్యవస్థలను నడిపారు.సచివాలయం ఉద్యోగులు, అధికారులు చర్చించుకుంటున్న దాని ప్రకారం వివరాల సేకరణలో వెలుగుచూసిన అంశాలెన్నో? తెలంగాణ రవాణా శాఖలో డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ (డీటీసీ) కే పాపారావు సాధారణ ఉద్యోగి స్థాయి నుంచి డిప్యూటీ ట్రాన్స్ పోర్టు కమీషనర్ (డీటీసీ)వరకు ఎదిగారు.తనకుఎదురేలేదు అన్న విధంగా పదేళ్ల పాటు తెలంగాణ రవాణశాఖలో చక్రం తిప్పారు. ఉద్యోగులు, బాధితులు ఎంత మంది ఫిర్యాదు చేసినా అప్పటి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్, కమిషనర్లు బుట్ట దాఖలు చేసేవారు. తమపై వేధింపులకు గురిచేస్తున్నారని మహిళా ఉద్యోగులు కమిషనర్ కు ఫిర్యాదు చేసినా కనీసం చర్యలు తీసుకున్న పాపాన పోలేదు.



ఎంతో మంది అర్హులైన ఉద్యోగులు ఉన్నా వారిని కాదని జూనియర్ అయిన మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) పాపారావును 2016 సంవత్సరం ఫిబ్రవరిలో రోడ్డు ట్రాన్స్ పోర్టు అధికారి (ఆర్టీఓ) గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 16ను ఉల్లంఘించి పదోన్నతి ఇచ్చారంటూ భారత రాష్ట్రపతికి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదు. మళ్లీ కొద్ది నెలలకే డిప్యూటీ ట్రాన్స్ పోర్టు కమిషనర్ గా పదోన్నతి కల్పించి, ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో నియమించారు. గ్రూప్ వన్ లో ఇంటర్వ్యూకు ఎంపికైన వారిలో మార్కులు, ఇంటర్వ్యూ మార్కుల ఆధారంగా రోడ్డు ట్రాన్స్‌పోర్టు అధికారిగా ఎంపికవుతారని, అలాంటి పోస్టును అర్హతలేని పాపారావుకు కేటాయించడంపై నిరుద్యోగులు మండిపడ్డారు. తమ పొట్టకొడుతున్నారని, ఇలాంటి వారితో సమాజానికి నష్టం అంటూ విమర్శించారు. అడ్మినిస్ట్రేటివ్ విభాగం నుంచి ఖాళీలను బట్టి పదోన్నతులు ఇవ్వడం విధానంగా వస్తున్నది. ఈ విధానాన్ని రవాణా శాఖలో రద్దు చేయించారు. రాష్ట్రంలో జరిగే బదిలీలపై ఆజమాయిషీ చెలాయించారు. ఏ బదిలీ జరగాలన్నా తన కనుసన్నల్లో చేయాలని, తను చెప్పినట్లు నడచుకోవాలని కమిషనర్లను ఆదేశించేవారని.. వినకపోతే అప్పటి సీఎం ఇంటికి వెళ్లి ఫిర్యాదు చేసేవారన్న ఆరోపణలు ఉన్నాయి. కరీంనగర్ లో అనుమతి లేకుండా పార్క్ స్థలంలో ట్రాక్ ఏర్పాటు చేసి తన తండ్రి పేరు పెట్టారని రవాణాశాఖ గుర్తించింది. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పాపారావుపై కఠిన చర్యలు ఉంటాయని, విజిలెన్స్ విచారణ జరుగుతుందని అందరూ ఆశించారు. సచివాలయంలోని రవాణాశాఖ అధికారులు సైతం పాపారావు పాపాలకు సంబంధించిన ఫైలును సిద్ధం చేశారు. కానీ ఉద్యోగుల ఆశలు అడియాసలు చేసేలా రవాణా శాఖ పెద్దలు నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసేందుకు వీఆర్ఎస్ పెట్టుకోవడం, వెంటవెంటనే నిర్ణయాలు జరగడం చకచకా జరిగిపోయాయి. పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు, అక్రమాలు చేసిన ఆయనపై విచారణకు ఆదేశించకుండా, చర్యలు తీసుకోకుండా రాజీనామాను ఆమోదించడం వెనకాలా కోట్ల రూపాయలు చేతులు మారాయని రవాణా శాఖ ఉద్యోగులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో ఆయన సునాయసంగా రాజీనామాను ఆమోదింప చేయించుకున్నారని అంటున్నారు.

**నరేందర్ రావు వీఆర్ఎస్ ఆమోదం**

సచివాలయంలోని రెవెన్యూశాఖలో బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయే వరకు ఒక వెలుగు వెలిగిన ఎం.నరేందర్ రావు వీఆర్ఎస్ ఆమోదం కూడా ప్రస్తుతం సచివాలయంలో హాట్ టాపిక్ గా మారింది. ఎన్నో ఆరోపణలు ఉన్నా, వాటన్నింటి బుట్ట దాఖలు చేస్తూ వీఆర్ఎస్ కు ఆమోదం చేసి బారాఖుల్లా మాఫీ చేశారని అంటున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నాటికి నరేందర్ రావు సాధారణ సెక్షన్ ఆఫీసర్ మాత్రమే. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎవరికీ లభించని పదోన్నతులు ఈయనకు లభించాయని అప్పట్లో పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. అసిస్టెంట్ సెక్రెటరీ, డిప్యూటీ సెక్రెటరీ, జాయింట్ సెక్రెటరీ, ఆ తరువాత అడిషనల్ సెక్రెటరీ గా పదోన్నతి పొందారు. ఈ పదోన్నతులపై అప్పట్లో పెద్ద రగడ జరిగినా ప్రభుత్వ పెద్దలు ఏమాత్రం ఖాతర్ చేయలేదు. సచివాలయం నిర్మాణం ఇలా ఉండడానికి కారణం ఈయనే అంటారు. అధికారుల గదులను చిన్నగా చేయడం, ఎవరైనా వస్తే కూర్చోవడానికి స్థలం లేకుండా ఇరుకుగా కట్టించడంలో ప్రధాన భూమిక పోషించారని అంటున్నారు. అడిషనల్ సెక్రెటరీ స్థాయి అధికారి కూడా సీనియర్ అసిస్టెంట్ మాదిరి దిగజార్చిన ఘనత దక్కిందంటున్న పరిస్థితి. ఫైళ్లు దాచుకునేందుకు కూడా స్థలం లేకుండా చేయడం, సెల్లార్‌లో డిప్యూటీ సెక్రెటరీ స్థాయి అధికారులను కూర్చొనేలా ఏర్పాట్లు చేశారంటున్నారు.

రాష్ట్రంలో సచివాలయంలో పనిచేసే అధికారులకు ఉన్న హోదా,గౌరవం లేకుండా చేయడంలో సఫలీకృతులయ్యారు.

సచివాలయం ఉద్యోగుల మాక్స్ హౌసింగ్ సొసైటీలో అక్రమాలపై ఇప్పటికే నరేందర్ రావుపై విజిలెన్స్ కమీషన్ విచారణ జరుపుతోంది. తన అక్రమ పదోన్నతులపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదులు అందాయి. విజిలెన్స్ విచారణ జరుగుతుండగానే వీఆర్ఎస్ ఫైలును ఎలా ఆమోదిస్తారని నలుగురు సచివాలయం ఉద్యోగులు ఎక్కడ కూడినా చర్చించుకుంటున్న పరిస్థితి నెలకొన్నది.

**ఆ మంత్రి ఆశీస్సులే ఆయనకు శ్రీ రామ రక్షగా మారాయా?**

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహాయంతోనే చర్యల నుంచి తప్పించుకున్నారని ఆయన ఆశీస్సులతోనే తెలంగాణ ఫుడ్ కమీషన్ లో మెంబర్ సెక్రెటరీ గా బదిలీ చేయించుకుని, అక్కడ కొద్ది నెలలు కొనసాగారు. ఉద్యోగం చేస్తే ముమ్ముందు ఇబ్బందులు వస్తాయని గమనించిన నరేందర్ రావు ఈ ఏడాది జనవరి నెలలో వీఆర్ఎస్ కు దరఖాస్తు చేశారు. ఈ విషయం బయటకు రాకుండా తన పని కానిచ్చేశారు. ఏప్రిల్ నెలలో పదవీ విరమణ చేసిన సీఎస్ శాంతికుమారి వీఆర్ఎస్ కు ఆమోద ముద్ర వేసి వెళ్లిపోయారు. ఈ విషయం ఎక్కడ కూడా లీక్ కాలేదు. రెండు రోజుల క్రితం వీఆర్ఎస్ కు ఆమోద ముద్ర వేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో సచివాలయంలోని ఉద్యోగులు షాక్ కు గురయ్యారు. ఇన్నాళ్లు ఆయన మీద చర్యలు తీసుకుంటారనుకున్న ఉద్యోగుల ఆశలుకాస్తా అడియాసలుగా మిగిలి పోయాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# క్యాబినెట్‌లో గ్రేటర్‌కు చోటిస్తారా? రంగారెడ్డి జిల్లా పరిస్థితేంటి?

### రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై ఏడాది కాలంగా కొనసాగుతున్న చర్చ?
### నెలల తరబడి విస్తరణ లేదు.. పైగా రోకటి పోటులా హైడ్రా దూకుడు!
### ఇంత పెద్ద ఆదాయం కల్గిన జిల్లాకుస్పీకర్ పదవితో సరిపెడతారా?
### త్వరలో మునిసిపల్ కార్పోరేషన్ల విలీనం.పునర్వ్యవస్థీకరణ!
### రంగారెడ్డి,హైదరాబాద్ రెండు జిల్లాల్లో కరీంనగర్ మంత్రుల పెత్తనం?
### గతంలోమాదిరినడుస్తున్న బీఆర్ఎస్ ఎంఐఎం ఎమ్మెల్యేల హవా!
### రంగారెడ్డి జిల్లానుంచి ఒక సీనియర్ మంత్రి ఉండాల్సిన అవసరం!

చెన్నూరి అన్వేషి (ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

అతి త్వరలో తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ ఖాయం అనుకుంటున్న నేపథ్యంలో హైదరాబాద్, రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్ర నిరాశను వ్యక్తం చేస్తున్నారు. పెద్ద నగరం,

పెద్ద జిల్లా అయిన తమ నేతలకు క్యాబినెట్‌లో ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల నేపథ్యంలో ఇక్కడ ఒక మంత్రి ఉండటం అవసరమని స్పష్టం చేస్తున్నారు

**రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై ఏడాది కాలంగా కొనసాగుతున్న చర్చ?**

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై ఏడాది కాలంగా చర్చ జరుగుతున్నది కానీ కార్యరూపం దాల్చడం లేదు. ఒక కోటి మందికి పైగా జనాభా ఉన్న గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు రంగారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యమే లేకుండా పోయింది. ఈ రెండు ప్రాంతాలపై కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రులు పెత్తనం సాగించడంతో ఇబ్బంది పడుతున్నామని స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్వరలో చేపడుతారని చెబుతున్న మంత్రివర్గ విస్తరణలో రెండు జిల్లాలను విస్మరిస్తే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పదని కార్యకర్తలే వ్యాఖ్యానిస్తుండటం విశేషం.

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా గెలుపొందలేదు. ఎంఐఎం, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరఫున గెలిచిన దానం నాగేందర్ తప్పని పరిస్థితుల్లో కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు. రంగారెడ్డి జిల్లాలో ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విజయం సాధించారు. ఇబ్రహీంపట్నంనియోజకవర్గం నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి నుంచి టీ రామ్మోహన్ రెడ్డి, పరిగి నుంచి బీ మనోహర్ రెడ్డి,వికారాబాద్ నుంచి గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపొందారు. చేవెళ్ల, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాలెయాదయ్య టీ ప్రకాష్ గౌడ్, అరికెపూడి గాంధీ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

హైదరాబాద్ నుంచి పార్టీ ఎమ్మెల్యే ఎవరూలేకపోవడంతో మాజీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అయిన దానం నాగేందర్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరఫున ఇద్దరు నాయకులు చర్చలు జరిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరితే మంత్రి పదవితో పాటు సముచిత గౌరవం ఇస్తామని హామీ ఇచ్చారు. అదే పనిగా వారు వెంటపడటంతో నాగేందర్ కూడా సరే అని అనక తప్పలేదు.

**నెలల తరబడి విస్తరణ లేదు.పైగా రోకటి పోటులా.హైడ్రా దూకుడు!**

నెలలు గడుస్తున్నా మంత్రివర్గ విస్తరణ ఊసు లేకపోవడం, తన నియోజకవర్గంలో ఇతర కాంగ్రెస్ నాయకుల పెత్తనంతో నాగేందర్ ఒకింత ఆగ్రహానికి గురయ్యారని వార్తలు వచ్చాయి. తన నియోజకవర్గం చింతలబస్తీలో హైడ్రా అధికారులు ఆక్రమణ పేరుతో కూల్చివేతలు చేపట్టడంతో నాగేందర్ మరింత ఆవేశానికి లోనయ్యారు. ఒకనొక సందర్భంలో కాంగ్రెస్‌లో చేరి తప్పు చేశానా? అని సన్నిహితుల వద్ద బాధపడ్డారని తెలిసింది.

ఇదిలా ఉంటే తాజా పరిణామాల్లో క్యాబినెట్ విస్తరణలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు ప్రాతినిధ్యం కల్పించే విషయంలో ఎలాంటి వార్తలు రావడం లేదు. మిగతా జిల్లాల నుంచి పలానావాళ్లకు ప్రాతినిధ్యం కల్పిస్తున్నారని, కుల సమీకరణల నేపథ్యంలో పలానా వాళ్లకు పదవి రానున్నదని ప్రచారం మాత్రం జోరుగా సాగుతున్నది. ముస్లిం మైనారిటీ నుంచి ఎమ్మెల్సీ, సియాసత్ పత్రిక అధినేత అమేర్ అలీఖాన్ పేరు ప్రముఖంగా విన్పిస్తున్నది.ఎంఐఎంతో సాన్నిహిత్యం ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం అమేర్ అలీకి అవకాశం ఇవ్వకపోవచ్చునే వాదన కూడా ఉన్నది. ఒకవేళ ఇస్తే గ్రేటర్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రతికూల పరిస్థితులు ఎదురవుతాయని సీనియర్లు వ్యాఖ్యానిస్తున్నారు. జీహెచ్ఎంసీ పాలక వర్గం ఈ సంవత్సరం ఆఖరుతో ముగుస్తున్నది ఆ వెంటనే ఎన్నికలు నిర్వహించక పోయినా, మరో ఆరు నెలలకు నిర్వహించక తప్పదు. ఆ లోపు కాంగ్రెస్ శ్రేణులను సమాయత్తం చేసి, సిద్ధం చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉంది. గ్రేటర్ హైదరాబాద్‌కు మంత్రివర్గంలో చోటు ఇవ్వకుండా ఎన్నికల్లో ఏం ప్రచారం చేస్తారోననే? వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఈ విషయంలో బీజేపీ నుంచి తీవ్ర విమర్శలు తప్పేలా లేవని అంటున్నారు.

**ఇంత పెద్ద ఆదాయం కల్గిన జిల్లాకుస్పీకర్ పదవితో సరిపెడతారా!**



రంగారెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రసాద్ కుమార్‌ను అసెంబ్లీ స్పీకర్‌గా ఎంపిక చేశారు. జిల్లా నుంచి సముచిత స్థానం లభించిందని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు సంబురపడ్డారు. మరో మంత్రి పదవి కూడా దక్కుతుందని అనుకున్నారు. కానీ ఏడాదిన్నర అవుతున్నా ఉలుకూ పలుకూ లేదు. ఇక్కడి నుంచి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి పదవులు ఆశిస్తున్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మాదిగ కులం కోటాలో మంత్రి పదవి కోసం ప్రయత్నాలు చేసుకుంటున్నారని సమాచారం. ఇంత పెద్ద జిల్లాకు ఒక్క స్పీకర్ పదవి ఇస్తే సరిపోతుందా? అని రంగారెడ్డి జిల్లా కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. ఈ జిల్లా నుంచి పెద్ద ఎత్తున ఆదాయం రావడంతో పాటు పరిశ్రమలు ఏర్పాటుచేస్తున్నారని, ఇలాంటి తరుణంలో ప్రభుత్వంలో సముచిత గౌరవం ఇవ్వరా?అని ప్రశ్నిస్తున్నారు.

**త్వరలో మునిసిపల్ కార్పోరేషన్ల విలీనం.పునర్వ్యవస్థీకరణ!**

ఇప్పుడున్న జీహెచ్ఎంసీలో ఓఆర్ఆర్ పరిధిలోని మునిసిపల్ కార్పోరేషన్లు, మరికొన్ని గ్రామాలను విలీనం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. గ్రేటర్‌లో పాలకవర్గం పదవీకాలం పూర్తయిన వెంటనే ప్రభుత్వం కార్పోరేషన్లను విలీనం చేస్తూ ఉత్తర్వులు ఇవ్వనున్నది.

**రంగారెడ్డి జిల్లానుంచి ఒక సీనియర్ మంత్రి ఉండాల్సిన అవసరం!**

ఆ తరువాత రెండు లేదా నాలుగు గ్రేటర్ కార్పో రేషన్లను ఏర్పాటు చేసి, ఎన్నికలకు వెళ్లాలనే యోచన ఉందని తెలుస్తున్నది. ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి, ఎన్నికల్లో సమాయత్తం చేయడానికి రంగారెడ్డి జిల్లా లేదా నగరం నుంచి ఒక సీనియర్ మంత్రి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందనిపార్టీనాయకత్వం అభిప్రాయపడుతున్న పరిస్థితి నెలకొన్నది.

**రంగారెడ్డి,హైదరాబాద్ రెండుజిల్లాల్లో కరీంనగర్ మంత్రుల పెత్తనం?**

హైదరాబాద్ జిల్లాలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రంగారెడ్డి జిల్లాలో ఐటీ శాఖ మంత్రి డీ శ్రీధర్ బాబు ఇన్‌చార్జ్‌లుగా ఉన్నారు. కరీంనగర్ జిల్లాకు చెందిన ఈ ఇద్దరినీ రేవంత్ రెడ్డి నియమించారు.ఐతే వారిఆధిపత్యం కోసం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి క్యాబినెట్‌లో ప్రాతినిధ్యం లేకుండా చేస్తున్నారని స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలుఆక్రోశం వ్యక్తంచేస్తున్నారు తమకు ఏదైనా ఇబ్బంది వస్తే ఏ మంత్రి వద్దకు వెళ్లాలో? అర్థం కావడం లేదని అంటున్నారు.

**గతంలోమాదిరి బీఆర్ఎస్,ఎంఐఎం ఎమ్మెల్యేల హవా!**

గతంలోమాదిరి బీఆర్ఎస్,ఎంఐఎం ఎమ్మెల్యేల హవా నడుస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముమ్ముందు జరిగే ఎన్నికలకు వీరితో ఎలా వెళ్తారో? మేమూ చూస్తామని కుతకుతలాడుతున్నారు. తమ సహాయ, సహకారాలు లేకుండా గ్రేటర్‌లో పార్టీ కార్పోరేటర్లను గెలిపించుకోవడం అంత సులువు కాదని తేల్చి చెబుతున్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు ఆలోచించాలని కోరుతున్నారు.



# పద్మశాలి సేవ సంస్థాన్ నూతన కార్యవర్గం ఎన్నిక





నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిది

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శ్రీ హనుమాన్ మార్కండేయ పద్మశాలి సేవ సంస్థ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగినది సేవా సంస్థ వ్యవస్థాపకులచే నూతన కార్యవర్గాన్ని నియమకం జరిగినది సేవాసంస్థాన్ అధ్యక్షులుగా గె%శీ%ట్యాల రమేష్ ప్రమాణ స్వీకారం చేసినారు ఉపాధ్యక్షులుగా చిందం భగవాన్ ప్రధాన కార్యదర్శిగా తడగొప్పుల బాలరాజు కోశాధికారి వేముల గంగాధర్ సంయుక్త కార్యదర్శి చిలుక దేవదాస్ కార్యవర్గ సభ్యులుగా బత్తుల తిరుపతి ఎల్లే రాజు భీమనాథుని సురేందర్ పులి భాస్కర్ గోవింద్ గంగారాజు భోగ శ్రీహరి ప్రమాణస్వీకారం చేసినారు ఈ కార్యక్రమంలో సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు సిరపురం రమేష్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు అవధూత రజినీకాంత్ భావన ఋషి అధ్యక్షులు కొక్కుల అంజయ్య సేవా సంస్థాన్ మాజీ అధ్యక్షులు కొక్కుల బాలకృష్ణ రాపల్లి శ్రీధర్ గూడూరు మధు వ్యవస్థాపకులు వేముల శ్రీనివాస్ కొక్కుల ప్రసాద్ మద్దిరాల నరేష్ బిల్ల కృష్ణ హరి వాసం రమేష్ నాగుల పరశురాములు మల్లేశం కోడం శ్రీనివాస్ చిలుక బాబు మరియు సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భావి ప్రధాని రాహుల్ గాంధీ

### న్యూఢిల్లీలో నిర్వహించిన యువజన కాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్న జరుకుల లక్ష్మి తిరుపతి

దేవరకొండ నీలగిరి వార్త



న్యూఢిల్లీలో నిర్వహించిన యువజన కాంగ్రెస్ ప్రత్యేక సమావేశానికి హాజరైన భావి ప్రధాని రాహుల్ గాంధీతో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి తిరుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో యువజన కాంగ్రెస్ మహిళా విభాగంలో చురుకైన పాత్ర పోషించి గల్లి నుండి ఢిల్లీ దాకా పనిచేస్తున్న గిరిజన మహిళ ఆయన లక్ష్మి నిజంగా అభినందనీయురాలని తెలిపారు లక్ష్మీ సేవలను తప్పకుండా యువజన కాంగ్రెస్ గుర్తిస్తుందని భవిష్యత్తులో సముచితమైనటువంటి స్థానం కల్పిస్తామని తెలిపారు. గ్రామ గ్రామాన పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని కోరారు.

# తెలంగాణ రజోత్సవ సభ విజయవంతం పట్ల కృతజ్ఞతలు

### డివిజన్ అధ్యక్షులు కొమ్మినేని ఆంజనేయులు



దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫోరం (టీయూడబ్ల్యూజే 143) రజితోత్సవ సభ విజయవంతం చేసిన జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు టియుడబ్ల్యూజే 143 దేవరకొండ డివిజన్ అధ్యక్షులు కొమ్మినేని ఆంజనేయులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.దేవరకొండ నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు ఈ ఉత్సవంలో పాలుపంచుకునేందుకు తన నాయకత్వంలో రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు .దేవరకొండ నియోజకవర్గ టీయూడబ్ల్యూజే అధ్యక్షులు కొమ్మినేని ఆంజనేయులు నేతృత్వంలో నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టులందరూ ఏకతాటిపై ఈ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కొమ్మినేని ఆంజనేయులు మాట్లాడుతూ, “జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారానికై నిరంతరం పాటుపడుతున్న ఏకైక బలమైన వేదిక టీయూడబ్ల్యూజే 143. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడంలో ఈ ఫోరం కీలక పాత్ర పోషిస్తుందన్న నమ్మకం మాకుంది,” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# కాన్సిరాం రాజ్యంలోనే తెలంగాణ పునర్నిర్మాణం సాధ్యం

### ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణ సంపదలో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు సమాన వాటా దక్కలేదని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు అన్నారు విద్యార్థులు సబ్బండ వర్గాల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో అగ్రవర్ణ పాలకులు ప్రభుత్వ విద్యా వ్యవస్థను వైద్య వ్యవస్థను నిర్వీర్యం చేశారు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించలేకపోయారు అణగారిన వర్గాలకు భూ పంపిణీ చేయలేదు కనీసం నిరుపేదలకు నివసించడానికి రెండు గదుల ఇల్లు కూడా నిర్మించలేకపోయారు సమస్త రంగాలలో పీడిత వర్గాలకు అన్యాయం చేశారు అగ్రవర్ణ పాలకులు భౌగోళిక తెలంగాణ ఏర్పడిన కానీ బహుజన ప్రజల తెలంగాణగా మారలేదన్నారు తెలంగాణలో దశాబ్ద కాలం పైగా బలహీన వర్గాలకు రాజ్యాంగ చైతన్యం కల్పిస్తూ కాన్షీరామ్ రాజకీయ పోరాట స్ఫూర్తిని బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల హృదయాలలో నింపుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ఒక లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర చేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ అధినాయకులు డాక్టర్ విశారదన్ మహారాజ్ నాయకత్వంలో రానున్న రోజుల్లో ఏర్పడబోయే కాన్షిరాం రాజ్యంలోనే తెలంగాణ పునర్నిర్మాణం సాధ్యమవుతుందన్నారు సబ్బండ వర్గాలు మేల్కొని మన సకల సమస్యల విముక్తికి మార్గం చూపించే మార్గదాత డాక్టర్ విశారదన్ మహరాజ్ నాయకత్వంలో కలిసి నడుద్దాం మన స్వరాజ్యాన్ని నిర్మించుకుందాం తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల కలలను సాకారం చేసుకుందాం అని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.

# ఎదురుగట్ల గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా కోడం శ్రీనివాస్ ఎన్నిక



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి



వేములవాడ మండలంలోని ఎదురుగట్ల గ్రామంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కోడం శ్రీనివాస్ మరియు కార్యవర్గం అధ్యక్షులు కోడం శ్రీనివాస్ ఉపా ధ్యక్షులు బత్తుల నాగరాజు ప్రధాన కార్యదర్శి కోడం కన కయ్య కోశాధికారిగా కోడం గంగాధర్ గౌరవ అధ్యక్షులు కోడం గోవర్ధన్ ముఖ్య సలహాదారులు కనుకుంట్ల అంజయ్య కోడం శ్రీనివాస్ లస్మయ్యా కోడం నరసయ్య మరియు కార్యవర్గ సభ్యులు అందరూ కలిపి ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షులు కోడం శ్రీని వాస్ మాట్లాడుతూ సంఘానికి సంబంధించిన ఎలాంటి సమస్యలున్న ముందుండి నడిపిస్తా అని చెప్పేసి మాట ఇవ్వడం జరిగింది నూతనంగా ఎవరికైనా అధ్యక్షులు మరియు ఉపాధ్యాయులు కార్యదర్శి ఆ%శీ%దరిని సంఘ సభ్యులు సన్మానించడం జరిగింది వీరికి ప్రత్యేక శుభాకాంక్షలు చెప్పుతూ గేంట్యాల రమేష్ బిల్లా కృష్ణ హరి మల్లేశం చిలుక దాసు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళలు, విద్యార్థినిల రక్షణకు అధిక ప్రాధాన్యం

- మైనర్ల పట్ల వేధింపులకు పాల్పడితే పోక్సో చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తాం.
- విద్యాసంస్థలు ప్రారంభం అయ్యే సమయం కావున యాజమాన్యాలు విద్యాసంస్థల్లో జాగ్రత్తలు పాటించాలి.
- వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు.
- తల్లిదండ్రులు పిల్లల నడవడికను గమనించాలి.
- సోషల్ మీడియా ప్రభావానికి గురి కావొద్దు.

- కె.నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట



నీలగిరి వార్త, సూర్యాపేట:-

మహిళలు, బాలికల, విద్యార్థునిల రక్షణకు సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని వీరి రక్షణలో అనుక్షణం పనిచేస్తున్నామని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. స్మార్ట్ ఫోన్స్ అందుబాటులో ఉండడం వల్ల సోషల్ మీడియా ప్రభావం యువత పై అధిక ఉన్నదని, దీని ద్వారా మంచిని నేర్చుకోవాలి తప్ప చెడు మార్గంలోకి, చెడు ఆలోచనలోకి వెళ్ళవద్దని కోరారు. 18 సంవత్సరాల లోపు వారిపై వేధింపులకు పాల్పడితే ఫోక్సో చట్ట ప్రకారం కఠినమైన కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మహిళలు, విద్యార్థినిల రక్షణలో పోలీస్ శాఖ షీ టీమ్స్, కళా బృందాలతో విద్యాసంస్థల్లో, కాలనీలలో, రద్దీ ప్రాంతాలలో మహిళల రక్షణలో నూతన చట్టాలు, జైలు శిక్షలు అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బస్టాండులు, కళాశాలలు, రద్దీ ప్రాంతాలు, షాపింగ్ మాల్స్ సినిమా థియేటర్స్ మొదలగు ప్రాంతాలలో ఆకతాయిలపై నిఘా ఉంచామని అన్నారు. మహిళలను గౌరవించడం మన సాంప్రదాయమని సమాజంలో మహిళల పురోగతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహిళల పట్ల వేధింపులకు పాల్పడితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోక్సో కేసులలో కఠినమైన జైలు శిక్షలు పడతాయని అని తెలిపారు. 18 సంవత్సరాల లోపు విద్యార్థులు ఎలాంటి ఆకర్షణలకు లోను కాకుండా చదువుకోవడంపై దృష్టి పెట్టాలని బాగా చదువుకోవాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లల నడవడికపై దృష్టి పెట్టాలని వీరిని గమనించాలి అని ఏమైనా తప్పుడు మార్గంలోకి వెళుతున్నట్లయితే వారిని కౌన్సిలింగ్ ద్వారా సన్మార్గంలోకి తీసుకురావాలని కోరారు. విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా విద్యాసంస్థల్లో ఆయా యాజమాన్యాలు జాగ్రత్తలు పాటించాలని ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ లాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీస్ శాఖ సహకారంతో విద్యాసంస్థల్లో యాంటి ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. లా అండ్ ఆర్డర్ పోలీసు మరియు షీ టీం బృందాలు రద్దీ ప్రాంతాలలో బస్టాండ్ కళాశాల నందు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎవరు కూడా మహిళలను విద్యార్థులను వేధింపులకు గురి చేయకుండా ఉండాలని కోరారు.

**నలుగురు పోలీసు సిబ్బందికి రాష్ట్ర స్థాయి పోలీసు సేవా పతకాలు**

2025 సంవత్సరం జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభ అవార్డు నందు సూర్యాపేట జిల్లా పోలీసులకు పోలీసు సేవా పతకాలు వచ్చాయి.

1. సాగర్ రావు, హెడ్ కానిస్టేబుల్, కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్.
2. వెంకటరమణ, హెడ్ కానిస్టేబుల్, కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్. 3. లింగయ్య ఎఆర్ హెడ్ కానిస్టేబుల్, సూర్యాపేట జిల్లా ఆర్మడ్ పోలీస్ విభాగం.
4. . నాగమోహన్, ఎఆర్ కానిస్టేబుల్, సూర్యాపేట జిల్లా ఆర్మడ్ పోలీస్ విభాగం.

అవార్డు పొందిన సిబ్బందికి జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుంది

నీలగిరి వార్త, సూర్యాపేట:-

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కౌన్సిల్ సభ్యులు బండారు రాజా, శ్రీ సంతోషిమాత దేవస్థానం ప్రధాన కార్యదర్శి బ్రాహ్మాండ్లపల్లి మురలీధర్ లు తెలిపారు. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ గ్రామం లో వేంచేసి ఉన్న అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకరైన జోగులాంబ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మహిమాన్వితమైన జోగులాంబ అమ్మవారిని దర్శించుకోవడం పూర్వ జన్మ సుకృతమన్నారు. అమ్మవారి దయతో రాష్ట్రంలో సకాలంలో వర్షాలు పడి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవస్థానం ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాష్, ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్, కమిటీ సభ్యులు బోనగిరి విజయకుమార్, గోపారపు రాజు, మహంకాళి ఉపేందర్, గుడిపాటి నాగేశ్వరరావు, సోమ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..




# ఘనంగా పదవి విరమణ మహోత్సవం



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

జవహర్ లాల్ నవోదయ విద్యాలయం నిజాంసాగర్ గత 29 సంవత్సరాలుగా ఎంటిఎస్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ ఈరోజు రిటైర్మెంట్ అయినటువంటి బాదావత్ దూరి భాయ్ స్కూల్ ప్రిన్సిపాల్ స్కూల్ స్టాప్ అందరూ దూరి భాయ్ ని ఘనంగా వీడుకోలు ఘనంగా జరపడం జరిగింది స్కూల్లో అన్నివేళలా పనిచేస్తూ ఈరోజు తన బాధ్యత నుండి బాదావత్ దూరి భాయ్ వీడుకోలు పలకడం జరిగింది

# వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుములా సత్యనారాయణ



ఎల్లారెడ్డి మండలంలోని సోమార్ పేట్ గ్రామానికి చెందిన శ్రీమతి శ్రీ రాగులు గంగవ్వ పరువయ్య గార్ల ఏకైక పుత్రుని వివాహము ఎల్లారెడ్డి లోని బాలా గౌడ్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిపారు ఆహ్వానం మేరకు మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో,మాజీ వార్డ్ మెంబర్పల్ల గంగయ్య,నెల్లి భాగయ్యా ,శివయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఇన్చార్జి ఆర్డీవోగా ఎల్లారెడ్డి బాధ్యతలు చేపట్టిన కిరణ్మయి



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి ఆర్ డి ఓ గా పదవీ విరమణ చేసిన మన్న ప్రభాకర్ స్థానంలో బాన్సువాడ సబ్ కలెక్టర్గా విధులు నిర్వహిస్తున్న కిరణ్ మై ఎల్లారెడ్డి ఇన్చార్జి ఆడియో గా బాధ్యతలు చేపట్టారు.

# విద్యార్థినిని అభినందించిన ఎమ్మెల్యే



దేవరకొండ నీలగిరి వార్త

గిరిజన ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రతిష్టాత్మకమైనటువంటి ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఏకలవ్య, ఫైన్ ఆర్ట్స్ స్కూళ్లలో అర్హత సాధించడం అభినందనీయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్‌బాలు నాయక్ అన్నారు. ఇటీవల విడుదలైన పరీక్ష ఫలితాలలో డిండి మండలం ప్రతాపనగర్ గ్రామం మాజీ సర్పంచ్ జరుపుల లక్ష్మీ తిరుపతి కుమారుడు జశ్వంత్ అర్హత సాధించిన సందర్భంగాఆదివారం క్యాంప్‌కార్యాలయంలో తల్లిదండ్రులతో కలిసి విద్యార్థినిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.

## సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమము తేదీ 2-6-2025 రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహి స్తున్నందున, సోమవారం నిర్వహించవలసిన ప్రజావాణి కార్యక్రమమును రద్దు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నూతన కార్యవర్గం ప్రకటన



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మియాపూర్‌లో భారతీయ జనతా పార్టీ హాఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది,

రాజమత అహల్యా బాయి హెూల్కర్ జయంతి వేడుకలు పురస్కరించుకొని ఈ నేలని, సంస్కృతిని, చరిత్రని, సనాతన ధర్మాన్ని పరిరక్షించేందుకు అవతరించిన మహనీయురాలు, మహారాణి, మాల్వా సామ్రాజ్య రాజమాత, అహల్యాబాయి హెూల్కర్ 300వ జయంతి సందర్భంగా ఆ మహనీయురాలి చిత్రపటానికి పూలమాల వేసి వందనాలు సమర్పించడం జరిగింది. ఈ సమావేశంలో హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నూతన కార్యవర్గం ప్రకటించడమరియు రానున్న రోజుల్లో నిర్వహించవలసిన ఇతర కార్యక్రమాలపై సమావేశంనిర్వహించడం జరిగింది ,

హాఫీజ్ పేట్ డివిజన్

బీజేపీ నూతన కార్యవర్గంలో నియమితులైన నాయకులకు నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది, హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులుగా యమ్.వెంకటేశ్వర్లు , టీ.శివాజీ , టీ.ప్రసాద్ పాత్రో , శివ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిలుగా ఎన్. జగదీశ్వర్ గౌడ్ , వీ. రాజు ముదిరాజ్ ,కార్యదర్శులుగా పీ. గిరిష్మా , వై. రాజు యాదవ్ , సాయి కళా , యమ్. వి. సుబ్బారావు , కోశాధికారిగా ఏ.సుభాష్ , కార్యవర్గ సభ్యులుగా విజయ్ కుమార్ , రామారావు , సుబ్బారెడ్డి , సాయి హర్షిత , నాగరాణి , రామ్ రెడ్డి , రాజు గౌడ్ , ప్రభాకర్ రెడ్డి , అశుత కులకర్ణి , అశోక్ ముదిరాజ్ , నరసింహ చారి , మునికొండ రాజకుమార్ , నరేష్ కి నియామక పత్రాలు ఇచ్చి , వారికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది,

అనంతరం హాఫీజ్ పేట్ డివిజన్‌లో ఎక్కువ సంఖ్యలో బీజేపీ సభ్యత్వం చేసిన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి శాలువాతో సత్కరించి, మేమంటో ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కన్వీనర్ కే.రాఘవేంద్ర రావు , శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ కో - కన్వీనర్ మల్లాపురం మణిభూషణ్ , హాఫీజ్ పెట్ డివిజన్ బిజెపి ప్రభారీ స్వామి గౌడ్ , బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి , మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు వినయ , మాజీ కౌన్సిలర్ రమణయ్య , బీజేపీ జిల్లా గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్ , బీజేపీ మజ్దూర్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆళ్ల వరప్రసాద్ , బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు , బీజేపీ డివిజన్ నాయకులు పాలం శ్రీనివాస్ , అశోక్ .జి , కృష్ణంరాజు , మనోజ్ యాదవ్ , నవీన్ కుమార్ , మహేష్ గౌడ్ , సంజు గౌడ్ , కన్న యాదవ్ , పోలింగ్ బూత్ అధ్యక్షులు , శక్తికేంద్రం ఇంచార్జ్ లు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరుల త్యాగ ఫలం తెలంగాణ సాధన





నీలగిరి వార్త/1 జూన్ / నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్

అమరవీరుల త్యాగ ఫలంతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యం అయిందని మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్,తెలంగాణా ఉద్యమకారులు నారాయణరెడ్డి,డేగ వీటి,సాగర్ లు తెలిపారు.తెలంగాణా ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద అమరవీరుల స్థూపం నిర్మాణ కమిటి ఆద్వర్యంలో తెలంగాణా అమరవీరుల జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు.అన్ని వర్గాల ప్రజలు ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యారని చెప్పారు.ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమంతో నాటి కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించారని చెప్పారు.తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడిన ఉద్యమకారులకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తేనే న్యాయం చేసిన వారు అవుతారని చెప్పారు.కార్యక్రమంలో ఉద్యమకారులు మారం శ్రీనివాస్,మాలోత్ దశరథ్ నాయక్,అరుణ,వెంకన్న,బంటు వెంకటేశ్వర్లు,దాసరాజు జయరాజు,చేగొండి మురళీ యాదవ్,బిఆర్ఎస్ విద్యార్ధి విభాగం రాష్ట్ర కార్యదర్శి షోయబ్,ఖాదర్,హరి,రమేష్,వంశీ తదితరులు.

## హెల్త్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్ నుండి కల్చలర్ ప్రోగ్రాం డైరెక్టర్‌గా స్వర శ్రీ డాక్టర్ కొండలరావు నియామకం





శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

ఈ కార్యక్రమంలో భాగంగా నేషనల్ స్పెషల్ మీట్ చీఫ్ గెస్టుగా సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ వి సంజీవ రావు ఎన్ ఎన్ మల్లేశ్వరరావు శోభన్ బాబు సేవాసమితి తెలంగాణ మహిళా కన్వీనర్ డాక్టర్ బి ప్రేమలత అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉస్మానియా యూనివర్సిటీ డాక్టర్ టి శ్రీనివాస్ ఎంబిబిఎస్ హ్యూమన్ రైట్స్ ప్రొటె క్ట్స్ అండ్ వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ గొట్టుముక్కల మాధవచారి ఫౌండర్ ఆఫ్ హెచ్ టి యు డాక్టర్ ఏ డేవిడ్ పాల్ %జ%9 న్యూస్ సీఈఓ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్నారెడ్డి తిరుమల్ రెడ్డి హెల్ టాటా మని చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ కె ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఫౌండర్ కాకు మన జ్యోతి మాట్లాడుతూ ఈ సేవ కార్యక్రమాలలో అందర్నీ భాగస్వాములుగా చేసినందుకు ఎంతో సంతోషిస్తున్నాను అదేవిధంగా కొన్ని పోస్టులు అందరికీ ఇవ్వడం వలన మీ అందరి బాధ్యత కూడా పెరిగిందని భావిస్తున్నాడని తెలియజేశారు స్వర శ్రీ కొండలరావు మాట్లాడుతూ కల్చరల్ ప్రోగ్రామ్ డైరెక్టర్ గా బాధ్యతలు ఇచ్చినందుకు కాకు మన జ్యోతి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకున్నారు.

## శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

**పాల్గొన్న పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ భేరి రామ్ చందర్ యాదవ్**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిది

శేరిలింగంపల్లి నియోజకవర్గ గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం లో కాంగ్రెస్ ఇంచార్జ్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ ఆధ్వ ర్యంలో భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మహేశ్వర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. గచ్చిబౌలి డివిజన్‌నల్లగండ్ల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో కళ్యాణ మహోత్సవం పూజా కా ర్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది జాతర అంగరంగ వైభవంగా వైభవోపేతంగా జరిగింది. శేరిలింగంపల్లి కాం గ్రెస్ ఇంచార్జ్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం పూజా కార్యక్రమాలు జాతర.. స్వామివార్ల ఊరేగింపు మరియు భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం వేడుక ఘనంగా గొప్ప వైభవోపేతంగా బ్రాహ్మణోత్తములచే కళ్యాణం చూడము చ్చటగా జరిపించారు. కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అందరికీ ఆహ్వానిస్తూ వచ్చిన పెద్దలకు నాయకులకు శాలువాలతో సత్కరించి కళ్యాణానికి వచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేశ్వర్ గౌడ్ ఈ కళ్యాణోత్స వానికి హాజ రు కావడం జగదీశ్వర్ గౌడ్ సన్మానించడం వేడుకగాని జరిగింది శేర్లింగంపల్లి ప్రజలకు నల్లగండ్ల ప్రజలకు సంతోషదాయకం. ప్రతి సంవత్సరం ఇలాగే భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం వైభోపే తంగా జరుపు కోవడం ఆనంద్ దాయకమని జగదీశ్వర్ గౌడ్ దంపతు లను అభినందించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు అభిమానులు కాంగ్రెస్ కార్య కర్తలు కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది. బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భ్రమరాంబ మల్లికార్జున స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొని జగదీ శ్వర్ గౌడ్ ప్రతి సంవత్సరం కల్యాణోత్సవం చేయడం సంతోషిదాయకమని దంపతులను అభినం దించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ గౌడ్ కూడా పాల్గొనడం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నం దున శేరిలిం గంపల్లి ప్రజలకు కూడా ఆనందం. బేరి రామ్ చందర్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యంగా హిందూ ధర్మాన్ని పాటించే ప్రజలందరూ ఆధ్యాత్మికంగా దేవదేవతలను పూ జించేవారు ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ భగ వంతుని దర్శించుకుంటూ ఆశీర్వాదం తీసుకోవడం గొ ప్పగా ఉంటుందని మనశ్శాంతిగా ఉండటానికి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనాలని తమ వంతు సహకారం నిర్వహకులకు అందిస్తున్నందుకు బేరి రామచందర్ యా దవ్ మరొకసారి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్ దంపతులు ఉద్దేశించి హృ దయపూర్వకంగా అభినందించారు. నల్లగండ్ల ప్రజలు గచ్చిబౌలి డివిజన్లోని ప్రజలతోపాటు శేరిలింగంపల్లి అభి మాన గణం నాయకులు కార్యకర్తలు పాల్గొనడం విశేషం. ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ గౌడ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు అనేక మంది పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొని జగదీశ్వరి గౌడ్ దంపతులను సన్మానించారు. మాజీ కౌన్సి లర్లు ముఖ్య నాయకులు, సునీత ప్రభాకర్ రెడ్డి వారి బృం దం పాల్గొని పూజా కార్యక్రమాల్లో నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, జయా రెడ్డి, ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్స్ బోటిక్ ప్రొప్రైటర్ కుషన్ రెడ్డి, అందిన కిరణ్ యాదవ్ బేరి చంద్రశేఖర్ యాదవ్, యువజన నాయకులు రాజు, లవణాచారి, మరి కాలనీ పెద్దలు మహిళా సోదరులు యోజన నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రజలు పెద్దెచ్చిన పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## రైతు రుణమాఫీ, రైతుభరోసా వెంటనే విడుదల చేయాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు**



నీలగిరి వార్త/ 1 జూన్/ నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్

రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ, మూడు సీజన్లకు సంబంధించిన రైతు భరోసా ఈ సీజన్లో వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల భాగంగా వ్యవసాయ పెట్టుబడులకు అవసరమైన రైతు భరోసా మూడు సీజన్ నుండి పెండింగ్లో ఉందని ఈ వాన కాలం సీజన్తో కలుపుకొని వెంటనే విడుదల చేయాలని కోరారు. రైతు భరోసా అందాక రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. రెండు లక్షల లోపు పెండింగ్లో ఉన్న 12 వేల కోట్ల రుణమాఫీకి నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. అందరికి రుణమాఫీ అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వాన కాలం సీజన్ లో నకిలీ విత్తనాలను, పురుగుల మందులను అరికట్టాలని డిమాండ్ చేశారు. భూసారాన్ని పెంచే జీలుగు ధరను ప్రభుత్వం భారీగా పెంచిందని అలా కాకుండా జీలుగు, పెసర, అలసందలను ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ అమలు చేయాలని, పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని కోరారు. స్వామినాథన్ కమిషన్ సూచనల ప్రకారం కనీసం మద్దతు ధర నిర్ణయించాలని, దాని అమలు కోసం గ్యారెంటీ చట్టాన్ని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పోలేపల్లి గోవింద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి నాయకులు వస్కుల సూర్యం, ఉన్న%శీ% వెంకటేశ్వర్లు, పర్వతం లింగయ్య, కృష్ణయ్య, రవి నాయక్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుంది



నీలగిరి వార్త, సూర్యాపేట:-

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కౌన్సిల్ సభ్యులు బండారు రాజా, శ్రీ సంతోషిమాత దేవస్థానం ప్రధాన కార్యదర్శి బ్రాహ్మండ్లపల్లి మురళీధర్ లు తెలిపారు. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ గ్రామం లో వేంచేసి ఉన్న అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకరైన జోగులాంబ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మహిమాన్వితమైన జోగులాంబ అమ్మవారిని దర్శించుకోవడం పూర్వ జన్మ సుకృతమన్నారు. అమ్మవారి దయతో రాష్ట్రంలో సకాలంలో వర్షాలు పడి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవస్థానం ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాష్, ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్, కమిటీ సభ్యులు బోనగిరి విజయకుమార్, గోపారపు రాజు, మహంకాళి ఉపేందర్, గుడిపాటి నాగేశ్వరరావు, సోమ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..

## హైదరాబాద్లో లెర్నింగ్ లైట్స్ ఇనిషియేటివ్ నిర్వహించిన 1 నెల వేసవి శిబిరం విజయవంతం




శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

ప్రాథమిక విద్యను బలపరచడం మరియు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సమగ్ర అభివృద్ధి అవకాశాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్న లెర్నింగ్ లైట్స్ ఇనిషియేటివ్ ( ఎల్ ఎల్ ఐ ) సంస్థ, ఒక నెల పాటు నిర్వహించిన వేసవి శిబిరాన్ని విజయవంతంగా ముగించింది. ఈ శిబిరం విద్యార్థుల లో సృజనాత్మకత,నైపుణ్యం,ఆత్మవిశ్వాసాన్నిపెంపొందించేలా రూపొందించబడింది. ఓముగింపు వేడుకలో ప్రముఖ అతిథులు పాల్గొని, విద్యార్థుల ప్రదర్శనలను ప్రశంసించారు.

ప్రొఫెసర్ నాగరాజు, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగాధిపతి, తెలంగాణ ఎడ్యుకేషన్ కమిటీ మెంబర్ , ప్రాథమిక విద్యపై ఎల్ ఎల్ ఐ దృష్టిని కొనియాడుతూ, ఇలా చేపట్టే సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు. డా. అలేఖ్య సింగపూర్, డెర్మటాలజిస్ట్, విద్యార్థులు తమ ఆశయాలపై దృష్టి నిలిపి, వాటిని సాధించే వరకు ప్రయత్నం చేయాలని ప్రోత్సహించారు. సుజన్ రంజన్ రావు ఎంపి యుపి గౌలిదొడ్డి ప్రధానోపాధ్యాయులు, మానవ వనరుల అభివృద్ధికి ప్రాథమిక విద్యే పునాది అని తెలియజేశారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను గుర్తించారు శిబిరంలో నేర్చుకున్న విషయాలను విద్యార్థులు కొనసాగించాలని కోరారు. కమలాకర్ ఆచార్య, జర్నలిస్టుల కాలనీ సొసైటీ డైరెక్టర్, వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు కమ్యూనికేషన్ మరియు జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నందుకు అభినందనలు తెలిపారు. స్కూల్లో తిరిగి చేరిన తర్వాత ఈ నేర్చుకున్న విషయాలను స్నేహితులతో పంచుకోవాలని సూచించారు. గోపరాజు , జర్నలిస్టుల సొసైటీ అధ్యక్షుడు, విద్య అనేది వ్యక్తిగతంగా పొందే గొప్ప ప్రివిలేజ్ అని వివరించారు. సమాజంలో ఉన్న అడ్డంకులను లెక్కచేయకుండా విద్యపై దృష్టి పెట్టాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రభుత్వ మరియు తల్లిదండ్రుల సహకారం ద్వారా విద్యార్థుల అభివృద్ధికి బలమైన మద్దతు అందిందని ప్రశంసించారు. సైదారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్, సాగర్ పరివార్ వైస్ ప్రెసిడెంట్, విద్యార్థులు నైపుణ్యం చుసిన తరువాత ఈ క్యాంపు పేద విద్యార్థులకు చాల ఉపయోగపడిందని నాకు అనిపించింది, ఇలాంటి క్యాంపులు ఇంకా జరగాలి. వేసవి శిబిరంలో విద్యార్థులు నృత్యం, నాటకం, కళలు మరియు క్రాఫ్ట్, జీవన నైపుణ్యాలు, ఆధారభూతమైన ఇంగ్లీష్ కమ్యూనికేషన్ మరియు లాజికల్ రీజనింగ్ వంటి అంశాలలో శిక్షణ పొందారు. విద్యార్థులు ప్రదర్శించిన నాటకం ద్వారా నైతిక సందేశాన్ని అందించడం ఈ కార్యక్రమంలో హైలైట్‌గా నిలిచింది. కిషన్ నాయక్, ఎల్ఎల్ ఐ తరఫున కృతజ్ఞతలు తెలుపుతూ, ముఖ్య అతిథులైన ప్రొఫెసర్ నాగరాజు, డా. అలేఖ్య, సైదా రెడ్డి, గోపరాజు మరియు శ్రీజన్‌కి ధన్యవాదాలు తెలిపారు. %హా×% స్థాపకులు సుభాని మరియు మోహన్, ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ వేసవి శిబిరం ద్వారా తెలంగాణలోని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను, అభివృద్ధిని అందించాలన్న లక్ష్యానికి ఎల్ఎల్ ఐ ఒక మెట్టు ముందుకు వేసింది.ఖ

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల నీలగిరి వార్త.

ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ నందు నేడు నిర్వహించబోయే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలు, కళ్యాణ లక్ష్మి%ఇ%షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి పథకం లబ్దిదారుల వివరాలు ఫోటో గ్యాలరీ రూపంలో ఏర్పాటు చేయాలని అన్నారు.అలాగే జూన్ 2వ తేదీన పరకాల నియోజకవర్గంలోని లబ్ధిదారులకు మార్కెట్ యార్డ్ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు, కొత్త రేషన్ కార్డులు,నిరుద్యోగ యువతీ యువకులకు రాజీవ్ వికాసం కి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను అందజేయనున్నట్లు తెలిపారు.

# వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఇందుకోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలనిహజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.ఖిలా వరంగల్ లోని ఖుష్ మహల్ మైదానంలో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిప్యూటీ సిటీ పోలీస్ కమిషనర్ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలతో కలసి పరిశీలించారు. సభా వేదిక వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై చేసే ఏర్పాట్లను పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ పతాకం ఎగురవేయడానికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, గృహ నిర్మాణాల శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గణపతి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్ నాగేశ్వరరావు, మున్సిపల్ ఎం హెచ్ ఓ రాజేష్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతిభ పాటవాలకు, శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయి: ఎంపీ రవిచంద్ర

**కరాటే క్రీడాకారులతో ఉల్లాసంగా పాల్గొన్న ఎంపీ.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆటలు ఆడడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, ఆరోగ్యం పెంపొందుతాయని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ఎంపీ రవిచంద్ర తన తల్లిదండ్రులు స్వర్గీయ వద్దిరాజు నారాయణ-వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం ఖమ్మం వర్తక సంఘం ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన నేషనల్ ఛాంపియన్ షిప్ -2025 కరాటే పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన తల్లిదండ్రుల చిత్రపటానికి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు.ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ కరాటేను కూడా క్రీడలలో భాగంగానే చూడాల్సి ఉంటుందని,ఇందులో బాగా రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా ఎంతో మంది కీర్తి గడించిన వారున్నారన్నారు.చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని,శ్రద్ధ చూపాలని, ఇందులో కూడా చక్కని భవిష్యత్తు ఉందని విద్యార్థులకు ఉద్బోధ చేశారు.ఖమ్మంకు చెందిన పోలీస్ అధికారి సాధుల సారంగపాణి కూతురు మేఘన షూటింగ్ లో విశేష ప్రతిభ కనబరుస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు పతకాలు సాధించారని ఎంపీ రవిచంద్ర వివరించారు.మేఘన, సానియా మీర్జా,నిఖత్ జరీనా వంటి ప్రముఖ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకుని బాలికలు ఆయా క్రీడల్లో రాణించాలని ఎంపీ రవిచంద్ర సలహానిచ్చారు.కరాటే నేర్చుకోవడం చాలా మంచిదని స్వీయరక్షణకు ఇది దోహదపడుతుందని చెప్పారు.కరాటేలో సుదీర్ఘ అనుభవం గడించిన, వివిధ పోటీలలో విశేష ప్రతిభ చూపి ఎన్నో మెడల్స్ సాధించిన జల్లెల శ్రీనివాసరావు సుమన్ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే-డూ అకాడమీ ఇండియా పేరుతో,మా తల్లిదండ్రులు వద్దిరాజు నారాయణ-వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం ప్రతి ఏటా హైదరాబాద్, వరంగల్,ఖమ్మం నగరాలలో పోటీలు నిర్వహిస్తుండడం అభినందనీయమని ఎంపీ వద్దిరాజు చెప్పారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర బాలబాలికల కరాటే పోటీలను కొద్దిసేపు తిలకించి వారిని మరింత ఉత్సాహపరిచారు,ప్రోత్సహించారు,పోటీలలో ప్రతిభ చూపిన వారికి మెడల్స్, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్జి కే.మురళీమోహన్,సినీ హీరో రణధీర్,సినీ నిర్మాత తాజ్, ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు, బీఆర్ఎస్ నాయకుడు తోట వీరభద్రం,పోలీస్ ఇన్స్పెక్టర్ స్వామి తదితర ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు.




# పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ.....



నీలగిరి వార్త కోదాడ నియోజకవర్గం సీఆర్కే సూర్యాపేట

పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ పంచాయతీ ఎన్నికల్లో వికలాంగుల రిజర్వేషన్ పై పక్క రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు లేఖ రాసి రోజులు గడుస్తున్న నేటికీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించక పోవడం పై ఆగ్రహం, పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం నరేష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గరిడేపల్లి మండలం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో నాడు పీసీసీ అధ్యక్షుని హోదాలో తమ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే అదే నెల నుంచి వికలాంగుల పెన్షన్ 6 వేలకు వృద్ధులు వితంతులు గీతా కార్మికుల బీడీ కార్మికుల పింఛలను 4 వేలకు పెంచుతామని అనేక బహిరంగ సభల్లో అనేక వేదికల మీద చెప్పి పింఛన్దారుల ఓట్లను కొల్లగొట్టి 16 నెల నుంచి ముఖ్యమంత్రిగా చలామణి అవుతూ నేటికీ ఎన్నికల సమయంలో పింఛన్దారులకు ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు పెంచేందుకు కృషి చేయకుండా రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగాలేదని తనను కోసిన తాను ఏమీ చేయలేవనంటూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని రాష్ట్ర ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేకుండా దాదాపు 26 వేల మంది వికలాంగులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాప్రతినిధులుగా రాజకీయ అవకాశం కల్పించే అవకాశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతిలో ఉన్న ఎందుకు పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేందుకు వెనకడుగు వేస్తున్నారో తెలంగాణ వికలాంగుల సమాజానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని ముఖ్యంగా ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలు అయినా ఆర్టీసీలో ఉచిత ప్రయాణం హామీని రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టం అమలు హామీని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీ హామీని వికలాంగుల సంక్షేమ శాఖ ప్రత్యేక శాఖ గుర్తింపు హామీని ముఖ్యంగా ఏఐసీసీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పిస్తామన్న హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన 16 నెలల పాలనాకాలంలో నెరవేర్చకుండా అడుగడుగున వికలాంగుల సమాజంపై వివక్ష ప్రదర్శిస్తున్న తీరు బాధాకరమని రాష్ట్రంలో వికలాంగులకు అవసరమైన పరికరాలను సైతం అందించలేని ద్రౌభాగ్యకరమైన స్థానంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉండటం దురదృష్టకరమని ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన తీరు మార్చుకొని పైసా ఖర్చు లేకుండా ఉన్న పంచాయతీ ఎన్నికల్లో వికలాంగుల రిజర్వేషన్ హామీని అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన పెన్షన్ పెంపు హామీతో పాటు ఇతర హామీలను వెంటనే నెరవేర్చేందుకు చర్యలు తీసుకోవాలని లేకుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై అసెంబ్లీ ఎన్నికల హామీలు నెరవేర్చేంతవరకు ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం నరేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు సంఘం గరిడేపల్లి మండల మహిళా అధ్యక్షురాలు నాగమణి జిల్లా మాజీ అధ్యక్షుడు కుర్ర గోపి యాదవ్ చారి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# యాదవులకు చట్టసభలలో 16 శాతం వాటా దక్కాలి

**తగుళ్ళ జనార్ధన్ యాదవ్ జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు**



నీలగిరి వార్త, సూర్యాపేట:-

యాదవులకు 16% వాటా దక్కాలి అని సూర్యాపేట జిల్లా కేంద్రంలో 60 ఫీట్ల రోడ్డు మహర్షి డిగ్రీ కళాశాలలో తగుళ్ళ జనార్ధన్ యాదవ్ అధ్యక్షతన ఆదివారం నాడు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ యొక్క సమావేశంలో జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ ఆదేశానుసారం జిల్లా నూతన కమిటీ నియమించి తగుళ్ళ జనార్ధన్ యాదవ్ మాట్లాడారు. ప్రకృతి ఒడిలో యాదవులు అధిక శాతం ఉంటూ, ప్రతి పంట పండిస్తూ, జంతువులను సాదుతూ, ఈ దేశానికి అన్నం పెడుతున్న యాదవులకు చట్టసభలలో ఈ పెద్ద పార్టీలు రాజకీయంగా మోసం చేస్తున్నాయని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఒక యాదవ కు మంత్రి పదవి ఇచ్చి, రానున్న రోజుల్లో ఎమ్మెల్సీలుగా ఆదికులను యాదవులనే తీసుకోవాలని, కార్పొరేషన్ చైర్మన్లుగా మరియు ప్రతి నియామకంలో యాదవులను అధిక శాతం పదవులు ఇవ్వాలని, లేనియెడల మా యాదవుల ఓటు బ్యాంకును మీరు కోల్పోతారని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా తెలియజేశారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవుల జనాభా ధమాషా ప్రకారం సీట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశం ముఖ్య అతిథులుగా జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జటంగి వెంకట నరసయ్య యాదవ్ ఆధ్వర్యంలో నియామకం జరిగింది. నూతన కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షులు సుంకరబోయిన వెంకన్న యాదవ్, ఉపాధ్యక్షులు కోడి సత్యనారాయణ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఆరాల రమేష్ యాదవ్, కార్యదర్శి కమ్మాల లింగయ్య యాదవ్, కోశాధికారి దూబాని మల్లేష్, సలహాదారులు మన్నే యాదగిరి యాదవ్, కోడి శివ యాదవ్, పట్టణ అధ్యక్షులు గోంద్ర హరీష్ యాదవ్, ఉపాధ్యక్షులు గడ్డం శివ యాదవ్, ప్రధాన కార్యదర్శి గజ్జి గోపి యాదవ్, సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షులు సుంకరబోయిన సతీష్ యాదవ్, తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు భయ్యా ఉపేందర్ యాదవ్, ఉపాధ్యక్షులు పగిడి ఉపేందర్ యాదవ్, మండల అధ్యక్షులు బొల్లం ప్రభాకర్ యాదవ్, ఉప్పల మధుసూదన్ యాదవ్, బోల్లక గణేష్ యాదవ్, గోర్ల అంజయ్య యాదవ్, నల్లబోతు అనిల్ యాదవ్, కోడి మల్లేష్ యాదవ్, అల్లంల శ్రీనివాస్ యాదవ్, గజ్జి నాగరాజ్ యాదవ్, హరీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్ ఇండియా - సండేస్ ఆన్ సైకిల్- వరల్డ్ బైస్కిల్ డే మై భారత్ సంస్థ

హనుమకొండ నీలగిరి వార్త.

భారత ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో ఏజే పెడల్స్, ట్రైసిటీ రైడర్స్ అసోసియేషన్‌హనుమకొండలో ఫిట్‌నెస్‌కు ప్రోత్సాహం – సైకిల్ ర్యాలీ విజయవంతం హనుమకొండ నగరంలో ఆదివారం ఉదయం కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడామంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారి మైభారత్ సంస్థ ఆధ్వర్యంలో ఏజే పెడల్స్ అండ్ ట్రై సిటీ రైడర్స్ వారి అనుసంధానంతో "ఫిట్ ఇండియా – సండేస్ ఆన్ సైకిల్" కార్యక్రమం భాగంగా సైకిల్ ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీని మై భారత్, ఏజే పెడల్స్, ట్రైసిటీ రైడర్స్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించాయి. హంటర్ రోడ్ నుండి మై భారత్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ వారి సమక్షంలో ప్రారంభమైన ఈ ర్యాలీ నగర సర్యూట్‌లో సాగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, సైక్లింగ్ ప్రేమికులు, ఆరోగ్య కార్యకర్తలు, స్థానిక ప్రజలు, ఎన్ఎస్ఎస్ కిట్స్ , వరంగల్ విద్యార్థులు, అలాగే ట్రైసిటీ రైడర్స్ అసోసియేషన్ నుండి చంద్ర శేఖర్ , ఏజే పెడల్స్ నుండి జయంత్, అవినాష్, నిఖిలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.. సుమారు 100 మంది సైక్లిస్టులు ఈ ర్యాలీలో పాల్గొని, ఆరోగ్యపరమైన జీవనశైలిని ప్రోత్సహించారు.ఈ ర్యాలీ ప్రధానంగా ప్రజల్లో ఆరోగ్యపరమైన అలవాట్లను పెంపొందించడం, సైక్లింగ్ ద్వారా శారీరక దృఢత్వాన్ని సాధించడం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడడం లక్ష్యంగా నిర్వహించబడింది. జిల్లా యువజన అధికారి అన్వేష్ చింతల మాట్లాడుతూ, "ఇలాంటి కార్యక్రమాలు యువతలో ఆరోగ్యపరమైన అలవాట్లను పెంపొందించడంలో దోహదపడతాయి. ప్రతి ఒక్కరూ వారంలో కనీసం ఒకరోజు సైక్లింగ్ చేయాలని నేను కోరుకుంటున్నాను" అన్నారు.మై భారత్ సంస్థ యువతలో దేశభక్తి, ఆరోగ్యపరమైన జీవనశైలి, మరియు సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఏజే పెడల్స్ ట్రైసిటీ రైడర్స్ అసోసియేషన్ సైక్లింగ్ ప్రోత్సాహానికి కృషి చేస్తున్నారు.ఈ ర్యాలీ విజయవంతంగా నిర్వహించబడిన నేపథ్యంలో, భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని నిర్వాహకులు భావిస్తున్నారు. సైక్లింగ్ ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, పర్యావరణాన్ని పరిరక్షించడం, సామాజిక చైతన్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారనీ చింతల అన్వేష్ డిప్యూటీ డైరెక్టర్ మై భారత్ మేరా యువభారత్ హనుమకొండ తెలిపారు.




# శాంతి భద్రతల పరిరక్షణకై పోలీస్ కవాతు

**వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణ కోసం మేమున్నామంటూ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహిస్తున్నామని వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ తెలిపారు. ఈ మేరకు వరంగల్ సబ్ డివిజన్ పరిధిలో వివిధ పోలీసు బలగాల ఆధ్వర్యంలో వరంగల్ పోచమ్మ మైదాన్ నుండి వరంగల్ కోట వరకు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ నందిరాం నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్ని జెండా ఊపి కవాతు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ఇన్స్పెక్టర్ లు తుమ్మ గోపిరెడ్డి, షకూర్, ట్రాఫిక్ సిఐ రామకృష్ణ, లతో పాటు ఎస్. ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# వేసవిలో లక్ష మందికి మజ్జిగ మంచినీరు అల్పాహారం వితరణ

**ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దుబ్బ.శ్రీనివాస్**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో వేసవికాలంలో . మజ్జిగ లో భాగంగా గత నాలుగు సంవత్సరాలు కాడ నుంచి మహాసభ కార్యాలయం ముందు వేసవి దృష్టిలో పెట్టుకొని వరంగల్ జిల్లా కేంద్రంగా ఉండే పాత బీట్ బజార్ వ్యాపార కేంద్రంలో వ్యాపారులు చిరు వ్యాపారులు కార్మికులు అనేక రంగాల్లో పనిచేసే ప్రజలంతా కూడా ఈ ప్రాంతంలో నిరంతరం ఉంటారు అట్లాంటి వారిని దృష్టిలో పెట్టుకొని మహాసభ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది అందులో భాగంగానే ఈ వేసవికాలంలో కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దుబ్బా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో 60 రోజులు 102 మంది దాతల సహకారంతో రెండున్నర క్వింటాల పెరుగు . 7000లీటర్ల వాటర్ పులిహోర పెరుగన్నం మజ్జిగ స్వీట్స్ అరటి పళ్ళు ఉప్మా ఇలాంటి అన్ని దాతల సహాయ సహకారాలతో లక్ష మందికి వితరణ చేపట్టాం ఈ విత్తన కార్యక్రమానికి నగరంలో ఉండబడే వ్యాపార వాణిజ్య సంస్థల ఆర్యవైశ్యులు వారి వారి పుట్టినరోజు పెళ్లిరోజు వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం దృష్టిలో పెట్టుకొని దాతలుగా సహాయ సహకారాలు అందించారు ప్రతిరోజు దాతలు పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఏది ఏమైనా నగరంలో ఆర్య వైశ్య మహాసభ ఆధ్వర్యంలో వీటితోపాటు అనేక సేవా కార్యక్రమాలు కూడా చేపట్టడం జరుగుతుంది అన్ని వర్గాల ప్రజలకి కుల మతాలకు అతీతంగా ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం హెల్త్ కార్యక్రమం అన్నదానాలు ఇలా చెప్పుకుంటూ పోతే విద్యార్థులకు పుస్తకాల పంపిణీ. అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ వేసవికాలంలో జరిగిన కార్యక్రమానికి దాతలకు ఈ మధ్య పంపిణీ ఇన్చార్జిలకు అన్ని విభాగాల మహాసభ నాయకులకి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి . గార్లపాటినాగేంద్రబాబు, . కోశాధికారి గందె శ్రీనివాస్ గుప్తా ఉపాధ్యక్షులు ఓలం సదాశివుడు అల్లాడి వీరభద్రయ్య సోమ అశోక్. శ్రీరామ్ శ్రీనివాస్ సేవాదళ్ గౌరవ అధ్యక్షుడు పాల మురలీధర్ అధ్యక్షుడు రఘు కార్యదర్శి కిషన్ యూత్ విభాగం అధ్యక్షుడు యాద రవికుమార్ పట్టణ అధ్యక్షుడు యాద గణేష్ జిల్లా కోశాధికారి ఓలం శంకర్ గోపాల్ నగర కార్యదర్శి రేపాల హరికృష్ణ కోశాధికారి సోమ సాయి మహిళా విభాగం అధ్యక్షురాలు సొల్లేటి కళావతి కార్యదర్శి శ్రీలత కోశాధికారి రాజమణి అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ తాటిపెల్లిసుప్రియ ఆర్గనైజింగ్ సెక్రటరీలు గోరంట్ల సంపూర్ణ గట్టు ధనలక్ష్మి మజ్జిగ పంపిణీ ఇన్చార్జి జిల్లా కార్యదర్శి. చిన్నాల సురేష్ మిత్తింటి సురేందర్ శివ వాణిజ్య వ్యాపార సంస్థల వైచైర్మన్ దుబ్బ. నారాయణ జిల్లా రాజకీయ విభాగాల చైర్మన్ పొట్టి శ్రీనివాస్ సీనియర్ నాయకులు బొజ్జ వెంకటేశ్వర్లు ఇమ్మడి శ్యాంసుందర్. పాల శ్రీనివాస్ . విద్యా కమిటీ చైర్మన్ పాల సత్యనారాయణ గీసుకొండ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఇమ్మడి శ్యాంబాబు కార్యదర్శి. మధు. ఈరోజు దాతలుగా మహంకాళి శ్రీరామచంద్రమూర్తి. జ్యోతి మరియు పాల సంతోష్ కుమార్ దివ్య. పాల లక్ష్మి కాంతం దుబ్బ స్వరూప శ్రీనివాస్ సహస్రిక ఈరోజు దాతలు వీరు పాల్గొని ప్రారంభించారు. రాబోవు కాలంలో . ఆర్యవైశ్య ఐక్యతతో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు పిలిపించారు.ఖ

# గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కి వెంటనే ఎన్నికలను నిర్వహించాలి




హనుమకొండ నీలగిరి వార్త.

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ పాలక వర్గం కాలపరిమితి ముగిసింది. గ్రేస్ పీరియడ్ ఆరు నెలలు కూడా పూర్తి అయింది. అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారి కలిసి ఎన్నికల ప్రక్రియను ప్రారంభించకుండా సరికొత్త డ్రామాలు తెరమీదకు తెచ్చి పదవుల్లో కొనసాగడాన్ని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (%ఎ%-143) తీవ్రంగా ఖండిస్తోంది. కార్యవర్గంలోని మెజారిటీ సభ్యులు %లూ% వైఖరిని తప్పు పడుతూ వెంటనే ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని గౌరవ జిల్లా కలెక్టర్ హన్మకొండ గారికి వినతిపత్రాన్ని సమర్పించారు. గడిచిన ఎన్నికల్లో అనేక తప్పుడు హామీలు ఇచ్చి గెలిచిన వీరు ఒక్కటి కూడా నెరవేర్చక పోగా ఇంకా పదవులు పట్టుకొని వేలాడుతూ ప్రెస్ క్లబ్ గౌరవాన్ని మంటలో కలుపుతున్నారు. తాజాగా వరంగల్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు, ఐడీ కార్డులు, ఇన్సూరెన్స్ అంటూ జర్నలిస్టులను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ రాజకీయ కుట్రలను నిలిపివేసి వెంటనే ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలి. లేదంటే పాలకవర్గం సభ్యులు, ఇతర యూనియన్ నాయకుల మద్దతుతో మేమే ప్రెస్ క్లబ్ ని స్వాధీనం చేసుకుంటామని హెచ్చరిస్తున్నాం. అని మస్కపురి సుధాకర్ అర్షం రాజ్ కుమార్ %ఖఔజీ (ఎ%-143) హన్మకొండ జిల్లా కమిటీ అన్నారు.

# వైభవంగా 34వ డివిజన్లోని శ్రీ మెట్ల బావి ధన మైసమ్మ దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గం ఆదివారం 34 డివిజన్లోని శ్రీ మెట్ల బావి ధన మైసమ్మ దేవి దేవాలయంలో ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ తూర్పు మాజీ శాసన సభ్యులు శ్రీ నన్నపునేని నరేందర్ - వాణి దంపతులు అనంతరం అమ్మవారి శోభాయాత్ర లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తోపాటు వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ తూర్పు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కరాటే ప్రభాకర్, మాజీ ప్రజా ప్రతినిధులు ప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియా బొగ్గు ఉత్పత్తి వివరాలు



నీలగిరి వార్త ఇల్లెందు ప్రతినిధి:

సింగరేణి సంస్థ ఇల్లెందు ఏరియాలో స్థానిక జిఎం కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన పత్రిక సమీక్షా సమావేశంలో మే నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఏరియా జి.యం కృష్ణయ్య తెలిపారు. మే-2025 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 3.10 లక్షల టన్నులకు గాను 2.71 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 87 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. 1.57 లక్షల టన్నుల బొగ్గును రైల్వే మార్గం ద్వారా, 0.42 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా, ఆర్.సి.హెచ్.పి ద్వారా 0.54, ఇల్లందు ఏరియాలో మొత్తం 2.54 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగిందన్నారు. మే నెలలో 41 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని, అదేవిధంగా ఇల్లందు ఏరియాకు కేట0చిన వార్షిక బొగ్గు లక్ష్యం 6.20 లక్షల టన్నులకు గాను 5.27 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 85% ఉన్నామన్నారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు, ఉద్యోగులకు జి.యం ప్రత్యేకం అభినందనలు తెలిపారు.

# వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఇందుకోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలనిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఖిలా వరంగల్ లోని ఖుష్ మహల్ మైదానంలో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిప్యూటీ సిటీ పోలీస్ కమిషనర్ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలతో కలసి పరిశీలించారు. సభా వేదిక వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై చేసే ఏర్పాట్లను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ పతాకం ఎగురవేయడానికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, గృహ నిర్మాణాల శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గణపతి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్ నాగేశ్వరరావు, మున్సిపల్ ఎం హెచ్ ఓ రాజేష్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాల్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జిల్లాలో ధాన్యం కోనుగొలులో ఉత్పన్నమయ్యే సమస్యల సత్వర పరిష్కారానికి ఏర్పాటుచేసిన కాల్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న కాల్ సెంటర్‌ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి టోల్ ఫ్రీ నెంబర్ కు రైతుల నుండి వచ్చిన ఫిర్యాదుల నమోదు రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏ ఏ సమస్యలపై రైతులు ఫిర్యాదులు చేశారు, పరిష్కార వివరాలను సిబ్బందిని ఆడిగి తెలుసుకున్నారు. రైతులు ధాన్యానికి కొనుగోలుకు సంబంధించి కాల్ సెంటర్ కుమే 21వ తేదీ నుండి నేటి వరకు మొత్తం 20 ఫిర్యాదులు రాగా పరిష్కార నిమిత్తం సంబంధిత అధికారులకు పంపించడం జరిగిందని సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా కాల్ సెంటర్ ఫిర్యాదు రిజిస్టర్ లో నమోదై ఉన్న చెన్నారావుపేట మండలం సూరిపల్లి రైతు చంద్రశేఖర్ తో, పర్వతగిరి మండల రైతు మధుతో కలె క్టర్ నేరుగా ఫోన్ లో సంభాషించి సమస్య పరిష్కారం కావడం



పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సౌకర్యం కోసం ఏర్పాటుచేసిన ఈ కాల్ సెంటర్ టోల్ ఫ్రీ .18004253424 నెంబర్ ను సద్వినియోగం చేసుకోని ధాన్యం కొనుగొలు ప్రక్రియ, ధాన్యం సేకరణ, రవాణా, మద్దతు ధర,తదితర సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు.ఖ

# ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు



హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ జిల్లా లక్ష్మీపురం గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాలను ముదిరాజ్ కులస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు ప్రతి సంవత్సరం మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుల్లు శివసత్తుల పూనకాల మధ్య ఆలయానికి చేరుకొని అమ్మవారికి మొక్కులు సమర్పించారు. మత్స్య సహకార సంఘం గ్రామ అధ్యక్షులు పల్లెబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు ఎంపీ రవిచంద్ర

## ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర అమరవీరులకు నా జోహార్లు జై తెలంగాణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్ని వర్గాల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు అన్ని రంగాలలో కొనసాగుతున్న అన్యాయాలను చూసి సహించలేక తమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు డిప్యూటీ స్పీకర్ పదవిని త్యజించి 2001లో టీఆర్ఎస్ స్థాపించారన్నారు. మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గాన్ని కేసీఆర్ అనుసరించి మహోద్యమాన్ని నిర్మించారని ,తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ప్రజల చిరకాల ఆకాంక్షను సాకారం చేశారని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. అభివృద్ధి,సంక్షేమం రెండు కండ్లుగా మహానేత కేసీఆర్ పదేళ్ల సుపరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించారన్నారు. పాతబడిపోయిన రాష్ట్ర ప్రధాన పరిపాలనా కేంద్రం సచివాలయాన్ని అధునాతనంగా, అద్భుతంగా కట్టించి, దానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడం జరిగిందన్నారు. నగరం నడిబొడ్డున, సచివాలయానికి సమీపాన 125 అడుగుల మహనీయులు అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ నెలకొల్పడాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. నేరాలను అరికట్టేందుకు,ప్రజల భద్రతకు అధునాతన సాంకేతిక విలువలతో కూడిన పోలీస్ కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హైదరాబాద్ మహానగరంలో వాహనాల రాకపోకలు సజావుగా ముందుకు సాగేందుకు గాను పలు ఫ్లైఓవర్స్,అండర్ పాసులు నిర్మించారని తెలిపారు. కేసీఆర్ నాయకత్వాన సుస్థిరమైన పాలన కొనసాగుతుండడం, శాంతి భద్రతలు సజావుగా ఉండడం, సరళమైన విధానాలతో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తరలివచ్చాయని, అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్, ఆపిల్,ఉబెర్, ఇన్ఫోసిస్ తదితర బహుళజాతి సంస్థలు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాయని ఎంపీ రవిచంద్ర చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా 23 జిల్లాలను ఏర్పర్చి ప్రభుత్వ శాఖలన్నింటిని ఒకేచోట చేరుస్తూ కలెక్టరేట్లను కట్టించారని, వైద్య, నర్సింగ్ కళాశాలలను ప్రారంభించారని ఎంపీ వద్దిరాజు కొనియాడారు. మహానేత కేసీఆర్ కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి రూపకల్పన చేసి మూడేళ్ల స్వల్ప కాలంలోనే పూర్తి గావించి సుమారు 2,45,000 ఎకరాలకు సాగునీళ్లను సమృద్ధిగా అందించి తెలంగాణను సస్యశ్యామలంగా, అన్నపూర్ణగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ఇక సంక్షేమం విషయానికొస్తే, కేసీఆర్ పేద బడుగు బలహీన వర్గాల వారందరికి మేలు జరిగేలా పథకాలు, కార్యక్రమాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలుపర్చారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. అన్ని వర్గాల పిల్లలకు ఇంగ్లీష్ మీడియంలో నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యనందించేందుకు 1104 గురుకులాలను నడిపించిన గొప్ప పాలనాదక్షులు కేసీఆర్ అని పేర్కొన్నారు. విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే యువత కోసం ఓవర్సీస్ పథకాన్ని ప్రవేశపెట్టి 20లక్షల చొప్పున ఉచితంగా సాయమందించారని ఎంపీ రవిచంద్ర తెలిపారు. వృద్ధాప్య,వితంతు,గీత,నేత,బీడీ కార్మికులు, వికలాంగులకు పింఛన్ సాయాన్ని పెంచారని, కళ్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ పథకాలు తెచ్చి పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు రూ.1,00,116 ఉచితంగా అందించారన్నారు. మాతా శిశు సంరక్షణకు కేసీఆర్ కిట్,అమ్మ ఒడి కార్యక్రమాలు,అంగన్ వాడీల ద్వారా, ప్రభుత్వ పాఠశాలల్లో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించారని ఎంపీ వద్దిరాజు




వివరించారు. ఇదంతా కూడా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు, సుదీర్ఘ రాజకీయ,పాలనానుభవం కలిగిన కేసీఆర్ తోనే సాధ్యమయిందనీ ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యవస్థాపన దినోత్సవం సందర్భంగా కేసీఆర్ సుపరిపాలనను మరోసారి గుర్తు చేస్తూ తెలంగాణ వాసులు,దేశవిదేశాలలో నివసిస్తున్న,స్థిరపడిన తెలంగాణ బిడ్డలందరికి ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

నీలగిరి వార్త ఇల్లెందు ప్రతినిధి:

కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం ఇల్లందు ఐఎఫ్టియు కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మతోన్మాద బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కొరకు కార్మికుల శ్రమను మరింత దోచి పెట్టేందుకు కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం దుర్మార్గమన్నారు. అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు, సామాజిక భద్రత, చట్టబద్ధ హక్కులు కల్పించాలని, కనీస వేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలని, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్, స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం డిమాండ్లు పరిష్కరించని యెడల జూలై 9న జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు సంపూర్ణంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు



జిల్లా సహాయ కార్యదర్శులు ఎండి. రాసుద్దీన్, ఎన్.సంజీవ్, కొండపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు, గౌని నాగేశ్వరరావు, డి.ప్రసాద్, నాయకులు కొప్పుల శ్రీనివాస్, యాసారపు వెంకన్న, గడ్డం నాగేష్, మంకెన వెంకటేశ్వర్లు, కే.వాసు, ఆదెర్ల అంజయ్య, రావూరి ఉపేందర్ రావు, తొగర సామేల్, రామిశెట్టి నరసింహారావు, ఎనగంటి రమేష్, ఏ.మంగీలాల్, కూరాకుల నరసింహారావు, డి. మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఆఫీసర్ క్లబ్‌లో మేనేజర్ ముసుగులో అక్రమాలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గోలి గోపాల్ రెడ్డి అనే వ్యక్తి 2015 సం.లో వరంగల్ ఆఫీసర్ క్లబ్ లో అప్పటి జాయింట్ సెక్రెటరీ ద్వారా నేను దానికి మేనేజర్ గా జాయిన్ అయినాడు, ఎలాగైనా సులబంగా డబ్బులు సమపాదించాలని నిర్ణయించుకొని, ఎవరైనా క్లబ్ లో మెంబర్ షిప్ కొరకు క్లబ్ వస్తే వారికి క్లబ్ ఎంట్రీ ఫీజు రూ.1,40,000/-వుంటుంది అని చెప్పడం తో వారు జాయిన్ కావడానికి వస్తే వారి వద్ద నుండి జాయినింగ్ ఫీజు తీసుకొని వారికి ఒక %×ణ% కార్డ్ ను ఇచ్చేవాడు, కానీ వారి వివరాలు మాత్రం క్లబ్ మినట్స్ బుక్ లో ఎంట్రీ చేసే వాడు కాదు. అట్టి డబ్బులను స్వంత ఆవసరాలకు వాడుకునేవాడు, ఇలా మొత్తంగా కలిపి సుమారు రూ.1,30,00,000/- ల వరకు తీసుకొని వాటిని క్లబ్ అకౌంటు లో కట్టలేదు. అదే విదంగా 2019 సం.లో అప్పటి జాయింట్ సెక్రెటరీ అయిన చెరుకు వెంకట రాజీరెడ్డి కూడా సుమారు కొంత మంది వ్యక్తులను క్లబ్ లో జాయిన్ కావడానికి తీసుకొని వచ్చి, అందులోని ముగ్గురికి సంబంధించిన డబ్బులు 4,20,000/- డబ్బులను గోలి గోపాల్ రెడ్డి ఇవ్వగా వాటిని కూడా క్లబ్ అకౌంటు లో కట్టకుండా వాడుకున్నాడు. అలాగే సదరు అలాగే చెరుకు వెంకట రాజీరెడ్డి మిగతా వారి వద్ద నుండి తీసుకున్న డబ్బులు సుమారు రూ.60,00,000/- ల వరకు తన స్వంత అవసరాలకు వాడుకొన్నాడు. అట్టి సమయం లో గోలి గోపాల్ రెడ్డి కి క్లబ్ లో షటిల్ బాయ్ గా పని చేసే పొడిశెట్టి రవీందర్ పరిచయం కావడంతో అతనికి కూడా ఎవరైనా క్లబ్ లో జాయిన్ కావడానికి వుంటే తీసుకరా కమిషన్ ఇస్తాను అని చెప్పగా అతను 07 గురిని వ్యక్తులను తీసుకరావడంతో వారి ఒక్కొక్కరి వద్ద నుండి రూ.1,50,000/- రూపాయలు ఎంట్రీ ఫ్రీ గా తీసుకొని వారికి %×ణ% కార్డ్స్ ఇచ్చినాడు. ఆ తరువాత కూడా మరో 7 మందిని తీసుకొని రాగా వారి ఒక్కొక్కరి వద్ద నుండి రూ. 2,00,000/- తీసుకొని వారికి %×ణ% కార్డ్స్ ఇచ్చినాడు,. వారి వద్ద తీసుకున్న డబ్బులను క్లబ్ అకౌంటు లో కట్టకుండా స్వంతానికి వాడుకున్నాడు. అట్టి డబ్బుల లో నుండి సదరు పొడిశెట్టి రవీందర్ కు పలు ధపాలుగా కలిపి రూ. 10,00,000/- ల వరకు యిచ్చినాడు. ఈ విషయం క్లబ్ బార్ లో పనిచేసే శ్రీనివాసు కు తెలియడంతో అతడిని కూడా కొంత మందిని తీసుకొస్తే, అతనికి కూడా కొంత కమిషన్ ఇస్తాము అని గోలి గోపాల్ రెడ్డి, రాజీ రెడ్డి రవీందర్ లము



కలిసి శ్రీనివాసు కు ఆశా చూపినారు. అందుకు మేము శ్రీనివాసు కు రూ.10,00000/- రూపాయలు ఇస్తాము అని చెప్పి, తరువాత ముగ్గురు మాట మార్చి డబ్బులు ఎక్కడివి, ఇచ్చేదే లేదు ఏమి చేసుకుంటావో చేసుకో అని చెప్పడంతో, అతను తేదీ, 18.04.2024 రోజున సాయంత్రము క్లబ్ లో మొదటి అంతస్తు లో నవారు పట్టి తో సీలింగ్ ఫ్యాన్ కు ఉరి పెట్టుకొని చనిపోయినాడు అతని చావు కి కారణము గోలి గోపాల్ రెడ్డి, రాజ్ రెడ్డి, రవీందర్ అనే వీడియో తన కొడుకు సెల్ కు పంపినాడు, ఆ విషయం లో సుబేదారి స్టేషన్ లో కేసు నమోదు అయినది. ఆ తరువాత క్లబ్ లో కమిటీ వేసి విచారణ చేయగా సదరు గోలి గోపాల్ రెడ్డి సుమారు రూ. 1,30,00,000/-, అలాగే చెరుకు వెంకట రాజీరెడ్డి సుమారు రూ. 60,00,000/- పొడిశెట్టి రవీందర్ సుమారు రూ.10,00,000/-, క్లబ్ లో ఎంట్రీ పెట్టకుండా వారి స్వంత అవసరాలకు వాడుకున్నట్టుగా క్లబ్ కమిటీ నివేధిక సమర్పించినది. ఈ ముగ్గురు కుమ్మక్కు అయ్యి మొత్తంగాను రూ.2,00,00,000/- క్లబ్ లో ఎంట్రీ పెట్టకుండా వారి స్వంత అవసరాలకు వాడుకున్నారు. వీరు సుమారు 145 సభ్యులకు మాయమాటలు చెప్పి డబ్బులు తీసుకున్నారు. ఈ విషయం లో వారి మీద సుబేదారి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయినదని తెల్పి వారు ముగ్గురు కలిసి క్లబ్ వాళ్ళతో మాట్లాడుకుందామని ఆఫీసర్ క్లబ్ కి రావడం లో, సుబేదారీ పోలీస్ వారు వచ్చి వీరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసు దర్యాప్తు లో ప్రతిభ కనబరిచనిన ఎస్సైరామరావు, ఏఎస్ఐ-వేంకటేశ్వర రావు, హెడ్ కానిస్టేబుల్ లు- శ్రీనివాస స్వామి, రోషన్ అల్, పిసీలు - ఉమేశ్ దేవేందర్ లను అభినందించిన సుబేదారి ఇన్స్పెక్టర్ పి. సత్యనారాయణ రెడ్డి.

# ఉత్తమ ఉద్యోగులను ప్రకటించిన యాజమాన్యం







నీలగిరి వార్త ఇల్లెందు ప్రతినిధి:

సింగరేణి సంస్థ ఇల్లెందు ఏరియాలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని ఉత్తమ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను యాజమాన్యం ఆదివారం ప్రకటించింది. ఈ సందర్భంగా ఉత్తమ అధికారి, ఉత్తమ ఉద్యోగులు పురస్కారాలకు ఎంపిక కాబడిన ఉద్యోగులను ఏరియా జనరల్ మేనేజర్ విసం కృష్ణయ్య అభినందనలు తెలియజేశారు. ఉండం బ్రహ్మం (అడిషనల్ మేనేజర్ )%-% కె..ఓ.సి (ఏరియా ఉత్తమ అధికారి), షైక్ అలియాజ్గర్ (హెడ్ ఓవర్ మ్యాన్) జె.కె.5.ఓ.సి. (ఉత్తమ ఉద్యోగి)లు ఉత్తమ ఉద్యోగులుగా సింగరేణి సంస్థ ప్రకటించింది. ఉద్యోగ పురస్కారానికి ఎంపిక కాబడిన ఉద్యోగులను స్థానిక బ్లాక్ డైమండ్ స్టేడియం నందు నిర్వహించబడే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో జి.ఎం విసం కృష్ణయ్య చేతుల మీదుగా సన్మానించి, ప్రశంస పత్రాలు అందజేస్తారు.

# గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కి వెంటనే ఎన్నికలను నిర్వహించాలి




హనుమకొండ నీలగిరి వార్త.

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ పాలక వర్గం కాలపరిమితి ముగిసింది. గ్రేస్ పీరియడ్ ఆరు నెలలు కూడా పూర్తి అయింది. అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారి కలిసి ఎన్నికల ప్రక్రియను ప్రారంభించకుండా సరికొత్త డ్రామాలు తెరమీదకు తెచ్చి పదవుల్లో కొనసాగడాన్ని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (%ఎ%-143) తీవ్రంగా ఖండిస్తోంది. కార్యవర్గంలోని మెజారిటీ సభ్యులు %ూు% వైఖరిని తప్పు పడుతూ వెంటనే ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని గౌరవ జిల్లా కలెక్టర్ హన్మకొండ గారికి వినతిపత్రాన్ని సమర్పించారు. గడిచిన ఎన్నికల్లో అనేక తప్పుడు హామీలు ఇచ్చి గెలిచిన వీరు ఒక్కటి కూడా నెరవేర్చక పోగా ఇంకా పదవులు పట్టుకొని వేలాడుతూ ప్రెస్ క్లబ్ గౌరవాన్ని మంటలో కలుపుతున్నారు. తాజాగా వరంగల్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు, ఐడీ కార్డులు, ఇన్సూరెన్స్ అంటూ జర్నలిస్టులను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ రాజకీయ కుట్రలను నిలిపివేసి వెంటనే ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలి. లేదంటే పాలకవర్గం సభ్యులు, ఇతర యూనియన్ నాయకుల మద్దతుతో మేమే ప్రెస్ క్లబ్ ని స్వాధీనం చేసుకుంటామని హెచ్చరిస్తున్నాం.అని మస్కపురి సుధాకర్ అర్షం రాజ్ కుమార్ %ఖఔజీ (ఎ%-143) హన్మకొండ జిల్లా కమిటీ అన్నారు.

# వైభవంగా 34వ డివిజన్లోని శ్రీ మెట్ల బావి ధన మైసమ్మ దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గం ఆదివారం 34 డివిజన్లోని శ్రీ మెట్ల బావి ధన మైసమ్మ దేవి దేవాలయంలో ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ తూర్పు మాజీ శాసన సభ్య లు శ్రీ నన్నపునేని నరేందర్ - వాణి దంపతులు అనంతరం అమ్మవారి శోభాయాత్ర లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తోపాటు వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ తూర్పు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కరాటే ప్రభాకర్, మాజీ ప్రజా ప్రతినిధులు ప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియా బొగ్గు ఉత్పత్తి వివరాలు



నీలగిరి వార్త ఇల్లెందు ప్రతినిధి:

సింగరేణి సంస్థ ఇల్లెందు ఏరియాలో స్థానిక జిఎం కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన పత్రిక సమీక్షా సమావేశంలో మే నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఏరియా జి.యం కృష్ణయ్య తెలిపారు. మే-2025 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 3.10 లక్షల టన్నులకు గాను 2.71 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 87 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. 1.57 లక్షల టన్నుల బొగ్గును రైల్వే మార్గం ద్వారా, 0.42 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా, ఆర్.సి.హెచ్.పి ద్వారా 0.54, ఇల్లందు ఏరియాలో మొత్తం 2.54 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగిందన్నారు. మే నెలలో 41 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని, అదేవిధంగా ఇల్లందు ఏరియాకు కేట0చిన వార్షిక బొగ్గు లక్ష్యం 6.20 లక్షల టన్నులకు గాను 5.27 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 85% ఉన్నామన్నారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు, ఉద్యోగులకు జి.యం ప్రత్యేకం అభినందనలు తెలిపారు.

# వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఇందుకోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలనిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఖిలా వరంగల్ లోని ఖుష్ మహల్ మైదానంలో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిప్యూటీ సిటీ పోలీస్ కమిషనర్ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలతో కలసి పరిశీలించారు. సభా వేదిక వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై చేసే ఏర్పాట్లను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ పతాకం ఎగురవేయడానికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, గృహ నిర్మాణాల శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గణపతి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్ నాగేశ్వరరావు, మున్సిపల్ ఎం హెచ్ ఓ రాజేష్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్రైస్తవుల సమాధికి స్థలం లేని భారత దేశం

















"మత మార్పిడి" ముద్రతో - భారత క్రైస్తవుల మీద దాడులు పెరిగిపోతున్న నేపథ్యంలో డా. కె. బాబురావు,ఐపిఎస్ (రిటైర్డ్), విశ్రాంత అదనపు డీజీపీ,మధ్యప్రదేశ్ ,సివిల్ రైట్స్ ఇనిషియేటివ్ ఇంటర్నేషనాలే జాతీయ అధ్యక్షులుతో ప్రత్యేక ఇంటర్వ్యూ. భారతదేశమంతటా "మత మార్పిడి" అనే దుష్ప్రచారంతో క్రైస్తవులపై దాడులు పెరిగిపోతున్నాయి. ఆదివాసులు, దళితులను ప్రధాన లక్ష్యంగా చేసుకొని ఈ ఘటనలు జరుగడం వల్ల,ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడి రాజ్యాంగ విలువలకు ముప్పుగా మారుతున్నాయి. ప్రత్యేకంగా మధ్య భారతదేశంయ ఛత్తీస్ఘడ్, మధ్యప్రదేశ్,ఒడిశా రాష్ట్రాలతో పాటు, ఉత్తరప్రదేశ్, ఆంధ్ర-తెలంగాణ రాష్ట్రాలలో ఊదృతమవుతున్నాయి.ఫలితంగా క్రైస్తవ ఆదివాసుల ఊర్లు ఖాళీ అవుతున్నాయి,
ఒకే తెగ వారిని "హిందూ ఆదివాసి" -"క్రైస్తవ ఆదివాసి" అనే మత ఆధారిత వర్గీకరణతో విభజిస్తున్నారు,
క్రైస్తవ ఆదివాసులకు స్మశానంలోస్థానం నిరాకరించబడుతుంది,
సుప్రీం కోర్టు వరకు వెళ్లినా న్యాయం దొరకని వైనం

**దేశమంతటా వ్యాపిస్తున్న మత దాడులు..**

ఒక మతోన్మాద సంస్థ నాయకులు ఛత్తీస్ ఘడ్ లోని మూడు గ్రామాలను ఊచ కోత కోస్తామని, అక్కడి క్రైస్తవ స్త్రీలను మాన భంగం చేస్తామని బహిరంగంగా ప్రకటించారు అటువంటి భయానక పరిస్థితులలో ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం పర్యటించి, పోలీసు ఉన్నతాధికారులతో సమావేశాలు నిర్వహించి,ఈ విపత్తుకు అడ్డుకట్ట వేసి ప్రజలకు-ప్రభుత్వానికి వారధిగా పనిచేసి భయంకరమైన మారణ హోమం నుండి బయటకు తెచ్చిన డాక్టర్ బాబురావు చేస్తున్న కృషిని అభినందిస్తూ సాక్ష్యం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాం.

**ప్రశ్న : ఛత్తీస్ ఘడ్ లో క్రైస్తవుల ఊచకోతను ఆపడం ఎలా సాధ్యమయ్యింది ?**

మూడు క్రైస్తవ గ్రామాలను ఊచకోత కోస్తామని కొందరు గోరక్ష హిందూ మతోన్మాదులు బహిరంగంగా సోషల్ మీడియాలో ప్రకటించినప్పుడు ప్రపంచమంతా నివ్వెరపోయింది. కోట్లాది మంది క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.కానీ ఛత్తీస్ ఘడ్ ప్రభుత్వం పట్టించుకోలేదు,వారిని హెచ్చరించడం గానీ, అదుపులోకి తీసుకోవడం గానీ జరగలేదు, ప్రపంచ క్రైస్తవులు నిద్రమానేసి కళ్ళల్లో వొత్తులు వేసుకొని కన్నీటి ప్రార్థనల్లో మునిగిపోయిన సందర్భం, ఇటువంటి భయానక వాతావరణంలో సివిల్ రైట్స్ ఇనిషియేటివ్ ఇంటెర్నేషణాలే ఈ మతోన్మాద మారణ హోమాన్ని ఆపాలని నిర్ణయం తీసుకుంది. జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె బాబురావు విశ్రాంత అదనపు డిజిపి నాయకత్వంలో ఆ సంస్థ కార్యదర్శి ఫ్రాంక్లిన్ సుధాకర్ కలసి చత్తీస్ ఘడ్ రాష్ట్రం వెళ్లి,ఆ రాష్ట్ర డిజిపి తో కలసి చర్చించి, పోలీస్ వ్యవస్థను అప్రమత్తం చేయడం వలన ప్రకటిత మారణహోమం నుంచి బయటపడ్డాం. పూర్తిగా శాంతి నెలకొన్నదని ఆ రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులు నిర్ధారణ చేసిన రోజున నిద్ర కోసం ఎదురు చూసిన కళ్ళు అప్పుడు నిద్రలోకి జారుకున్నట్టు ఆయన తెలిపారు.

**ప్రశ్న: సుప్రీమ్ కోర్టులో కూడా క్రైస్తవుల సమాధి కోసం స్థలం దొరకలేదు ? ఇదేమి న్యాయం ?**

సమాధానం:

రాజ్యాంగం లోని ఆర్టికల్ ఇరవై ఒకటి జీవించే హక్కు - వ్యక్తి స్వేచ్ఛ గురించి తెలియజేస్తుంది, జీవించడమంటే గౌరవప్రదమైన జీవితమని సర్వోన్నత న్యాయస్థానం అనేక సందర్భాలలో గుర్తు చేసింది. జీవితంలో మరణం ఆఖరి మజిలీ, కుటుంబానికి తమ సమాజానికి ఎంతో,బాధ, వేదన,దుఃఖం కలిగిస్తుంది, అంత్యక్రియలు వ్యక్తి జీవితంలో అంతర్భాగం,అయితే మతమార్పిడి పేరుతో విద్వేషం రెచ్చగొడుతున్న కొన్ని మూకలు, ఆరాధనలు అడ్డుకునేవారు స్మశానంలో సమాధి చేయనీయకుండా కూడా అడ్డం పడుతున్నారు. ఇటువంటి క్రూరమైన అమానవీయమైన పద్ధతి ప్రపంచంలో ఏ మూలన కూడా కనబడదు. ఛత్తీస్ ఘడ్ లోని బస్తర్ జిల్లా నివాసి ఒక పాస్టర్ కుమారుడు " నా తండ్రి మృత దేహాన్ని వారి తల్లిదండ్రుల సమాధి పక్కన గానీ మా స్వంత భూమిలో గానీ సమాధి చెయ్యడానికి అనుమతించాలని పాస్టర్ సుభాష్ భాగేల్ కుమారుడు రమేష్ భాగేల్ సుప్రీమ్ కోర్టును ఆశ్రయించాడు".అయితే పాస్టర్ సుభాష్ భాగేల్ మృత దేహం గ్రామ స్మశానంలోకి అనుమతిస్తే శాంతి భద్రతల సమస్య (లా అండ్ ఆర్డర్ ) తలెత్తే అవకాశం ఉన్నదని ఇంకెక్కడైనా సమాధి చేసుకోవాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం తెలిపిన విషయాన్ని హైకోర్టు తీర్పు వెలువరించింది.అదే విషయాన్ని నెల రోజుల తరువాత సుప్రీమ్ కోర్టు తీర్పు చెప్పింది.రాజ్యాంగం ప్రకారం క్రీస్తును నమ్మడం నేరమవుతుందా ? క్రీస్తును ఆరాధిస్తే అంటరానివారిగా పరిగనిస్తారా ? మేము భారతీయ మూలవాసులం,ఈ దేశ పౌరులం, మమ్మల్ని మనుషులుగా గుర్తించండి సమాజంలో మా వారి నుండి మమ్మల్ని వేరు చేశారు, సమాధిలో కూడా మమ్మల్ని వేరు చెయ్యవద్దని చేసిన హృదయ విదారక వాదన మతోన్మాదం ముందు ఓడిపోయింది.చివరకు ఊరికి దూరంగా ఇరవై ఐదు కిలో మీటర్ల దూరంలో సమాధి చేసుకోవలసిన దుస్థితి నా భారతీయుడికి ఏర్పడింది.ఇక్కడ రూల్ అఫ్ లా కాకుండా రూల్ ఆఫ్ ఇన్ఫ్లుయెన్స్ అమలవుతున్నదని నేను భావిస్తున్నాను ఈ దురాగతాలను ప్రశ్నించే క్రైస్తవులతోపాటు స్వచ్ఛమైన మానవతా వాదులు కావాలని నేను కోరుకుంటున్నాను,నా వంతుగా నేను సి ఆర్ ఐ ఐ తో కలసి సమాజ మార్పు దిశగా ప్రయత్నం చేస్తున్నాను.

**ప్రశ్న: ప్రస్తుత రాజ్యాంగ రద్దు చేసి ఆ స్థానంలో కొత్త రాజ్యాంగం తీసుకు రావాలని ప్రభుత్వం కోరుతోంది? మీరేమంటారు?**

సమాధానం:

అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే మేము రాజ్యాంగం రద్దు చేస్తామనే నినాదంతో ఎన్నికల బరిలోకి దిగిన ప్రస్తుత అధికార పార్టీకి వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారు.

రాజ్యాంగం రద్దు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పుడు అమలులో వుంది,మతనిరోధక చట్టాలను కఠినంగా అమలు చేస్తామని హామీ ఇచ్చిన అమిత్ షా కేంద్ర హోమ్ మంత్రి గా పాలన సాగుతున్న దేశంలో రాజ్యాంగ నిర్మాతల కలలకు అవరోధం ఆటంకం వుంటుంది గానీ,వారి ఆశయాలకు అను గుణంగా నడుచుకోవడం అసంభవం, రాజ్యాంగం వల్ల మాత్రమే స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం,సెక్యులర్ భావం నిలబడుతుంది, లేదంటే మనువాదం ఊయలూగుతుంది. మరొక విషయమేమంటే ప్రజలందరి ప్రాతినిధ్యంతో ఏర్పడిన ప్రజాస్వామ్య భావనలను చెరిపేసి మెజారిటీ- మైనారిటీ అనే ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులను పెంచడం వలన నేడు మూక దాడులు పెరిగాయి,పాలకుల మతోన్మాద పోకడల విధానాల వలన ప్రపంచ పటంలో అతిపెద్ద ప్రజాస్వామ్య భారత దేశం తలదించుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.ఈ నేపథ్యంలో సివిల్ రైట్స్ ఇనిషియేటివ్ ఇంటర్నేషనలే సంస్థను ఏర్పాటు చేసి రాజ్యాంగ స్ఫూర్తితో పని చేయడం జరుగుతున్నది, వత్తిడి, దోపిడీ,అసమానతలు లేని దేశం కోసం మేం పాటుపడుతున్నాం,ప్రజలు ప్రజాస్వామిక వాదులు,మేధావులు,రాజ్యాంగ విలువలు కలిగిన వ్యక్తులు అందరిని కలుపుకొని మా పోరాటం విజయవంతం చేస్తాం,దేశంలో ఎన్ని మతాలైనా వుండటమే లౌకిక వాదం అయితే మతోన్మాదం లేని సమాజం మనుషులంతా సమాన హక్కులతో,గౌరవంగా జీవించే దేశం కోసం పాటుపడటం మా లక్ష్యం,హిందువులు,ముస్లిం లు, క్రైస్తవులు, సిక్కులు,దళితులు,ఆదివాసులు అందరూ "మండి భోజనం " లాగా ఒకే టేబుల్ మీద భుజించే రోజులు రావాలని ఆశిద్దాం..

**ప్రశ్న: మతమార్పిడి అంటే ఏమిటి? మత ప్రచారానికి? మత మార్పిడికి తేడా ఏమిటి?**

సమాదానం:

మత ప్రచారాన్ని,భారత రాజ్యాంగం ఆర్టికల్ 25 అనుమతించింది,అయితే బలవంతపు మతమార్పిడులను నిరోధించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది,అయితే ఇస్కాన్ కు సంబంధిచిన హరే రామ హరే కృష్ణ వారు నడిబజార్లలో, చౌరస్తాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర డాన్సులు వేయడం,పాటలు పాడటం, వారి సాహిత్యం బలవంతంగా అమ్మడం,చందా వసూలు చెయ్యడం బహిరంగంగా చేస్తుంటారు, వారికి ఎటువంటి అనుమతులు ఉండవువారి చర్యలను ఏ ఒక్కరూ అభ్యంతర పెట్టరు, వ్యతిరేకించరు,ప్రశ్నించరుకానీ క్రైస్తవులు కరపత్రాలు పంచినా,సభలు పెట్టుకున్నా,సండేస్కూల్జరుపుకున్న మత మార్పిడి అనడం, ఆందోళనలు చెయ్యడం,కొట్టడం,చర్చిలు కూల్చడం చివరకు దాడిచేసిన వారే బాధితుల మీద పోలీస్ కేసులు నమోదు చేయించి వేధించడం హింసించడం జరుగుతుంది,

ఈ దుర్మార్గమైన చర్యలను ప్రశ్నించడానికి, చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి బాధితులు కూడా ముందుకు రాక పోవడం పెద్దసవాలుగా మారింది,క్షమ- సేవ అనే భావనల వలన క్రైస్తవులు అన్యాయాన్ని సహిస్తూ పోతే, బాధితులకు అన్యాయమే జరుగుతుంది కాబట్టి ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి,చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలి,అమానుషమైన సంఘటనలు పునరావృతం కాకుండా పోరాడాలి, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవాలి, క్రైస్తవుల ఆస్తులంటే అవి సామాజిక సంపదలాంటివి కాబట్టి వాటిని పరిరక్షించుకోవడం కూడా సామాజిక బాధ్యత గానే భావించి మిషనరీ ల త్యాగాలతో సాధించుకున్న సామాజిక సంపదను పోగొట్టకుండా ,పోరాడి భావితరాలకు అందేలా చేయాలి,హక్కులు ఒకసారి పోగొట్టుకుంటే మళ్లీ సాధించుకోవడం కొన్ని శతాబ్దాల కాలం పడుతుంది,పోరాడి సాధించుకున్న హక్కులు పోగొట్టుకుంటే మిగిలేది బానిసత్వం మాత్రమే. ఆర్టికల్ 25-28,14-21 మధ్య రాజ్యాంగం లోని ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే మతనిరోధకచట్టాలు దేశంలో 12 రాష్ట్రాలలో అమలవుతున్నాయి,క్రైస్తవులను పీడిస్తూ, వేధిస్తున్నాయి,క్రైస్తవులంతా ఐక్య పోరాటం చేయడం తక్షణ కర్తవ్యంగా భావించాలి..

**ప్రశ్న: పోలీసు వ్యవస్థ స్వతంత్రంగా వ్యవహరించడం సాధ్యం కాదంటారా?**

సమాదానం: పోలీస్ వ్యవస్థలో అనేకమంది నిజాయితీ గల అధికారులు వున్నారు,వ్యవస్థలో ఉన్న లోపాలు ఎదుర్కొంటూ అనేక చిక్కులను తొలగించుకుంటూ సామాన్యులకు న్యాయం చెయ్యడం కోసం ప్రయత్నం చేస్తుంటారు.నేను మధ్య ప్రదేశ్ లో జిల్లా ఎస్ పి (సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్) గా అదనపు డిజిపి గా పని చెయ్యడం వలన, పోలీసులతో ఉన్న స్నేహ సంబంధాల కారణంగా ఆ రాష్ట్రంలో జరుగుతున్న మత విద్వేషాల గురించి చర్చించినప్పుడు కొన్ని సందర్భాలలో ఉన్నతాధికారులు నిస్సహాయతను వ్యక్తం చేయడం జరుగు తుంది, ఎందుకంటే చట్టం అమలు చెయ్యవలసిన పోలీసు అధికారుల కాళ్ళు చేతులు కట్టేసి శాంతి భద్రతలు నెలకొల్పమంటారని వారు అంటున్నారు.గత కొన్ని సంవత్సరాలనుండి పోలీస్ వ్యవస్థలోకి రాజకీయ జోక్యం మితిమీరిపోయిందని కొందరు ఆరోపిస్తున్న సందర్భాలు కూడా ఉన్నాయి,ఇటువంటి పరిస్థితుల్లో న్యాయం కోసం కోర్టులను ఆశ్రయించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది, బీదరికంతో మగ్గిపోతున్న క్రైస్తవులు ఎంతమంది కోర్టులకు వెళ్ళగలరు? కోర్టులు ఆర్థిక భారంతో నిండి వుండడం వలన,అన్యాయాన్ని భరించడమో లేక ఊర్లు ఖాళీ చేసి దూరప్రాంతాలకు పారిపోవడమో లేదా వలసపోవడమో జరుగుతుంది.ఈ నేపథ్యంలో చట్టం నిజాయితీగా అమలు జరిగి బీదలకు న్యాయం జరగాలంటే పోలీస్ వ్యవస్థలోకి రాజకీయ జోక్యం లేకుండా చూడటం,స్వయం ప్రతిపత్తి గల సంస్థగా తీర్చి దిద్దడం వలన మాత్రమే సామాన్యులు పోలీసు మెట్లు ఎక్కే అవకాశం ఉంటుంది.

**ప్రశ్న: ఘర్ వాపసీ అంటే బలవంతపు ఘర్ బదిలీ గా మారిందంటారా?**

సమాధానం: ఘర్ లేని వాళ్లకు ఘర్ వాపసీ ఏ విధంగా వర్తిస్తది, అదొక అర్థం లేని వాదం,హిందూ వర్ణ వ్యవస్థలో బ్రాహ్మణ, క్షత్రియ,వైశ్య,శూద్ర అనే చాతుర్వర్ణంలో దళితులు, ఆదివాసులు లేరు,అటువంటప్పుడు ఈ రెండు వర్గాలు ఏ విధంగా హిందువులవుతారు? వారు మతం మారితే తిరిగి వారి స్వీయ మతంలోకి వచ్చినట్టు గా ఎలా పరిగణిస్తారు? క్రీస్తును నమ్మిన లక్షలాది దళితులు,ఆదివాసులను బలవంతంగా హిందూ మతంలోకి మార్చడం జరుగుతున్నది,వీళ్ళు చేసే రాజ్యాంగ విరుద్ధమైన చర్యలకు మతమార్పిడి నిరోధక చట్టాలు వారికి అనుకూలంగా రాసుకున్నారు.బలవంతంగా హిందూమతంలోకి మత మార్పిడి చేస్తున్న ఆర్ ఎస్ ఎస్,భజరంగదళ్,విశ్వహిందూ పరిషత్, హిందూ యువ వాహిని వంటి వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోకుండా,చర్చిలు, గృహాలు,ప్రార్థనాలయాలలో ఆరాదన కార్యక్రమాలు నిర్వహించే వారి మీద నకిలీ ఫిర్యాదులతో దాడులు చేయడం,చట్టాన్ని దుర్వినియోగం చేసి,జైళ్ళల్లో బంధించడం జరుగుతున్నది,మత సంబంధం లేని లౌకిక దేశంలో మత నిరోధక చట్టాల అవసరం ఎందుకు వచ్చినట్టు ప్రశ్నగా మారిపోయింది.1967 లో ఒరిస్సాలో మొదలు పెట్టిన మత మార్పిడి నిరోధక చట్టం 2025 జనవరిలో క్రైస్తవ మిషనరీ దంపతులు పాస్టర్ పప్పచ్చన్ లను కాటువేసింది, రెండేళ్ల జైలు శిక్ష,25 వేల రూపాయల జరిమానా విధించింది న్యాయస్థానం.క్రైస్తవులను వేధించడానికే రూపొందించిన ఈ చట్టాలు ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి.ఈ చట్టాలను సమీక్షించడమో రద్దు చేయడమో చేయాలి.లేకపోతే,అమాయకక్రైస్తవులుఅనేకమంది బలవుతారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుంది

నీలగిరి వార్త, సూర్యాపేట:-

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కౌన్సిల్ సభ్యులు బండారు రాజా, శ్రీ సంతోషిమాత దేవస్థానం ప్రధాన కార్యదర్శి బ్రాహ్మాం డ్లపల్లి మురళీధర్ లు తెలిపారు. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ గ్రామం లో వేంచేసి ఉన్న అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకరైన జోగులాంబ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సం దర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మహిమాన్వితమైన జోగులాంబ అమ్మవారిని దర్శించుకోవడం పూర్వ జన్మ సుకృతమన్నారు. అమ్మవారి దయతో రాష్ట్రంలో సకాలంలో వర్షాలు పడి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవస్థానం ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాష్, ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్, కమిటీ సభ్యులు బోనగిరి విజయకుమార్, గోపారపు రాజు, మహంకాళి ఉపేందర్, గుడిపాటి నాగేశ్వరరావు, సోమ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..

